www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | సోమవారం, సెప్టెంబర్ 28, 2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక: 204 | పేజీలు: 8 | వెల: రూ.5/-

ఫేస్‌బుక్‌లో మహిళతో పరిచయం

ఫేస్‌బుక్‌లో పరిచయమైన మహిళ మాయమాటలు నమ్మి, నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడి పెట్టిన ఓ దంత వైద్యుడు ఏకంగా రూ.14.61 కోట్లు పోగొట్టుకున్నారు. తెలంగాణలో ఇప్పటివరకు ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని జరిగిన అతిపెద్ద సైబర్ మోసాల్లో ఒకటిగా ఈ ఘటన నిలిచింది. బాధితుడు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ)ని ఆశ్రయించడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన 44 ఏళ్ల దంత వైద్యుడికి ఆగస్టు 27న ఫేస్‌బుక్ మెసెంజర్‌లో 'మోనికా మాధవ్' అనే పేరుతో ఒక మహిళ పరిచయమైంది. తాను చెన్నైకి చెందిన దానినని, విడాకుల ప్రక్రియలో ఉన్నానంటూ సానుభూతి పొందింది. ఆ తర్వాత తనను టెలిగ్రామ్‌లో సంప్రదించాలని కోరి, తాను ట్రేడింగ్ ద్వారా రోజూ రూ.4-5 లక్షలు సంపాదిస్తున్నట్లు నమ్మబలికింది.

బీసీలకు భరోసా..సామాజిక న్యాయమే లక్ష్యంగా ప్రజా

ప్రభుత్వం అడుగులు

- కులగణనతో మారనున్న రాజకీయ సమీకరణాలు
- 42 శాతం రిజర్వేషన్లు, ప్రత్యేక కార్పొరేషన్లు

గురుకులాలు, హాస్టళ్లు, ఉపకార వేతనాలు.. వృత్తిదారులకు చేయూత

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ సంక్షేమాన్ని కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం చేయకుండా.. జనాభా లెక్కలు, సామాజిక ప్రాతినిధ్యం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత వంటి అంశాలతో ముడిపెట్టి ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర కులగణన, దాని ఆధారంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రతిపాదన, ప్రత్యేక బీసీ కార్పొరేషన్ల ఏర్పాటు, బీసీ సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు, విద్యార్థుల కోసం గురుకులాలు--హాస్టళ్ల బలోపేతం వంటి చర్యలు ప్రభుత్వ విధానంలో కీలకంగా మారాయి.

కులగణన.. కీలక మలుపు

బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ పరిస్థితులను అంచనా వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (ఎస్ఈఈఈపీసీ) చేపట్టింది. ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం సర్వేలో 1.12 కోట్ల కుటుంబాలు, 3.55 కోట్ల మంది వివరాలు నమోదయ్యాయి. 2026 ఏప్రిల్‌లో సర్వే సమాచారాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సర్వే ప్రకారం బీసీలు, బీసీ ముస్లింలను కలిపి రాష్ట్ర జనాభాలో 56.33 శాతం ఉన్నట్లు నమోదైంది. ఇందులో బీసీలు 46.25 శాతం, బీసీ ముస్లింలు 10.08 శాతంగా ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వం దృష్టిలో ఈ గణాంకాలు కేవలం జనాభా లెక్కలుగా కాకుండా.. భవిష్యత్‌లో సంక్షేమ పథకాల రూపకల్పన, నిధుల కేటాయింపు, సామాజిక ప్రాతినిధ్యం వంటి అంశాలకు ఆధారంగా ఉపయోగపడాల్సిన సమాచారంగా ప్రభుత్వం భావిస్తున్నది.



42 శాతం రిజర్వేషన్ల ప్రతిపాదన

కులగణన ఆధారంగా స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించిన బిల్లులను శాసనసభ ఆమోదించింది. అయితే వాటి తుది అమలుకు రాజ్యాంగ, న్యాయపరమైన అంశాలు ముడిపడి ఉన్నాయి.



పల్లె పండుగ 3.0

సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు

- ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది.రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు.



భారత రైల్వేలో
కొత్త శకం

ఇంటర్నెట్ న్యూస్,సెప్టెంబర్27

భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు ఇంధనంతో నడిచే రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం సబర్మతిలో జెండా ఊపి ప్రారంభించారు.



ప్రీపెయిడ్ మొబైల్ యూజర్లకు శుభవార్త

ఇంటర్నెట్ న్యూస్,సెప్టెంబర్27

దేశవ్యాప్తంగా ఉన్న ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) భారీ ఊరట కల్పించాయి. ఇకపై టెలికాం కంపెనీలు తప్పనిసరిగా 30 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్‌లను అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాయి. అంతేకాకుండా, డేటా అవసరం లేని వారి కోసం కేవలం వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ లతో కూడిన ప్లాన్‌లను కూడా అందుబాటులో ఉంచాలని నిర్దేశించాయి.

అక్టోబరు 12 నుంచి శ్రీవారి
నవరాత్రి బ్రహ్మోత్సవాలు

- అక్టోబరు 12 నుంచి 20 వరకు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు
- అధికమాసం కారణంగా ఈ ఏడాది రెండోసారి బ్రహ్మోత్సవాల నిర్వహణ
- అక్టోబరు 16న గరుడ వాహనం, 19న స్వర్ణరథం, 20న చక్రస్నానం



అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు విడుదల చేశారు. ఇటీవలే టీటీడీ శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దసరా బ్రహ్మోత్సవాలకు సన్నద్ధమవుతోంది.

జాతీయస్థాయిలో
మెరిసిన ఏపీ

అధికారులకు చంద్రబాబు ప్రత్యేక అభినందనలు



- ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్‌కు జాతీయ స్థాయిలో గోల్డ్ అవార్డు
- రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖకు సిల్వర్ పురస్కారం

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

డిజిటల్ పాలన, సాంకేతిక ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రానికి చెందిన రెండు కీలక ప్రభుత్వ విభాగాలకు ప్రతిష్టాత్మక అవార్డులు లభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాలను సాధించిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ (ఏపీడీసీ), సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐడపీఆర్) అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.వివరాల్లోకి వెళితే, అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి చేపట్టిన డిజిటల్, సోషల్ మీడియా ప్రచారం, అవగాహన కార్యక్రమానికి గాను ఏపీడీసీకి గోల్డ్ అవార్డు దక్కింది.

విజయవాడలో
విషాద ఘటన

- విజయవాడలో విధి నిర్వహణలో సీఐ అలీ మృతి
- బందోబస్తులో ఉండగా గుండెపోటుతో కుప్పకూలిన వైనం

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

విజయవాడ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారి గుండెపోటుతో మృతిచెందారు. నున్న పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా పనిచేస్తున్న అహ్మద్ అలీ, విధుల్లో ఉండగానే తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయారు.వివరాల్లోకి వెళితే, ఆదివారం సచివాలయ ఉద్యోగులు తలపెట్టిన ఆందోళన కార్యక్రమం నేపథ్యంలో విజయవాడ వ్యాప్తంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ భద్రతా ఏర్పాట్లలో భాగంగా సీఐ అహ్మద్ అలీ తన సిబ్బందితో కలిసి గాంధీ నగర్‌లోని ధర్నా చౌక్ వద్ద విధుల్లో పాల్గొన్నారు.



భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి

- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి ప్రవాహం
- 8-9 లక్షల క్యూసెక్కులకు చేరనున్న వరద

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న వరద ప్రవాహంతో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద ఉద్ధృతి 8 నుంచి 9 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.



ఎన్ఆర్ఐల కోసం శ్రీవారి హుండీ నాణేలు

- ఐదేళ్ల తర్వాత మళ్లీ ప్రారంభమైన ప్రత్యేక కార్యక్రమం
- ప్రస్తుతం 20 డాలర్ల విలువైన అమెరికా నాణేల బాక్సుల విక్రయం

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు సమర్పించిన విదేశీ నాణేలను ఎన్ఆర్ఐలకు అందుబాటులోకి తెచ్చే కార్యక్రమం ఐదేళ్ల విరామం తర్వాత మళ్లీ ప్రారంభమైంది. 'సెవెన్ హిల్స్ టు సెవెన్ కాంటినెంట్స్' పేరుతో ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు (ఏపీఎన్ఆర్‌టీ) సొసైటీ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని పునరుద్ధరించింది.



బీసీలకు భరోసా..సామాజిక న్యాయమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు

మొదటి పేజి తరువాయి

విద్య.. ఉపాధిపై దృష్టి

బీసీ విద్యార్థుల కోసం గురుకులాలు, హాస్టళ్లు, ఉపకార వేతనాలు, పోటీ పరీక్షల శిక్షణ కొనసాగుతున్నాయి. సంప్రదాయ వృత్తులకు ఆర్థిక, సాంకేతిక సహాయం, యువతకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది.

ప్రత్యేక కార్పొరేషన్లు

బీసీలలోని వివిధ సామాజిక, వృత్తి వర్గాలకు ప్రత్యేకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం ముదిరాజ్, యాదవ, కుర్మ, మున్నూరుకాపు, పద్మశాలి, పెరిక, లింగాయత్, మేరా, గంగపుత్ర, రజక, నాయి బ్రాహ్మణ వర్గాలకు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. అంతే కాకుండా ఆయా కార్పొరేషన్లకు బడ్జెట్లో తగిన నిధులను కేటాయించింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారు. .

సంక్షేమానికి రూ.9,200 కోట్లు

కాంగ్రెస్ ప్రభుత్వం తొలి పూర్తిస్థాయి బడ్జెట్లోనే బీసీ సంక్షేమానికి రూ.9,200 కోట్లను కేటాయించింది. బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 2026-27 బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ సంక్షేమానికి కలిపి రూ.34,883 కోట్లు ప్రతిపాదించినట్లు బడ్జెట్లో పేర్కొన్నారు.

విద్య.. బీసీ సాధికారతకు ప్రధాన ఆయుధం

బీసీ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ హాస్టళ్లు, గురుకుల విద్యాసంస్థలు, ఉపకార వేతనాలు, పోటీ పరీక్షల శిక్షణ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. హాస్టళ్లలో విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్టడీ మెటీరియల్ తదితర సదుపాయాలు అందిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ వెల్లడించింది. బీసీ విద్యార్థులతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు కూడా ఆధునిక విద్యా వసతులు అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

బీసీ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు, ఆహార నాణ్యత, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. 2025లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్ల అత్యవసర అవసరాల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.60 కోట్లను విడుదల చేశారు. డైట్ ఛార్జీలు, తాత్కాలిక సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు తదితర అవసరాలకు ఈ నిధులు వినియోగించనున్నట్లు ప్రభుత్వ అధికారులు వెల్లడించారు.

వృత్తిదారులకు అండ

బీసీ వర్గాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు సంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంప్రదాయ వృత్తులకు ఆర్థిక, సాంకేతిక సహాయం అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. బీసీ సంక్షేమ శాఖ పరిధిలో కల్లుగీత కార్మికుల సహకార సంఘాల సమాఖ్య, గొర్రెలు--మేకల పెంపకదారుల సమాఖ్యలకు నిధులు విడుదల చేశారు. కల్లుగీత కార్మికుల భద్రత కోసం ఐఐటీ హైదరాబాద్ అభివృద్ధి చేసిన పరికరాన్ని పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించారు.

ఉపాధికి చేయూత

బీసీ యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి కల్పించేందుకు నైపుణ్య శిక్షణ, పోటీ పరీక్షల కోచింగ్, ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోంది. బీసీ సంక్షేమ శాఖలోని ఆర్థిక సంస్థల ద్వారా గ్రూపు ఆధారిత స్వయం ఉపాధి కార్యక్రమాలకు సబ్సిడీ, బ్యాంకు రుణాల విధానం అమల్లో ఉంది. 15 మంది సభ్యులతో కూడిన యూనిట్‌కు రూ.7.50 లక్షల యూనిట్ వ్యయంలో 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ, మిగిలిన 50 శాతం బ్యాంకు రుణంగా అందిస్తున్నారు. అంతేకాకుండా, మహిళల కోసం కుట్టుమిషన్ పథకాన్ని తీసుకొచ్చారు. దీని ద్వారా ఇప్పటికే 1.5లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

రాజకీయ ప్రాతినిధ్యమే తదుపరి లక్ష్యం

బీసీలకు సామాజిక, ఆర్థిక అవకాశాలతో పాటు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానంగా ముందుకు తీసుకెళ్తుంది. అందులో భాగంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టింది. 2024లోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను కులగణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా పెంచేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. అయితే, 2025 పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని భావించినప్పటికీ, న్యాయపరమైన చిక్కులు, కోర్టు ఆదేశాల నేపథ్యంలో మొత్తం రిజర్వేషన్ల పరిమితిని 50 శాతానికే పరిమితం చేశారు. కులగణనలో కేవలం జనాభా శాతాన్నే కాకుండా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ పరిస్థితులకు సంబంధించిన వివరాలను సేకరించడం మరో ముఖ్యమైన అంశంగా ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన సర్వే నివేదికలో మొత్తం 242 కులాల సమాచారాన్ని విశ్లేషించినట్లు పేర్కొన్నారు. అందులో బీసీ కేటగిరీలో 133 కులాలు ఉన్నాయని నివేదిక పేర్కొంది. బీసీల్లోనే అత్యంత వెనుకబడిన వర్గాలను గుర్తించి వారికి ప్రత్యేకంగా పథకాలు రూపొందించాలన్న చర్చకు కూడా ఈ సర్వే అవకాశం కల్పించింది.

అమలుపైన తలెత్తుతున్న ప్రశ్నలు

ప్రభుత్వం చేపట్టిన చర్యలతో పాటు వాటి అమలు, నిధుల వినియోగం, బీసీ సబ్‌ప్లాన్, పెండింగ్ పథకాలు వంటి అంశాలపై ప్రతిపక్షాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. 2026 మార్చిలో బీఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ బీసీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వాన్ని విమర్శించారు. బీసీ సంక్షేమంపై ప్రభుత్వ పనితీరును అంచనా వేయడంలో బడ్జెట్ కేటాయింపులతో పాటు వాస్తవ వ్యయం, లబ్ధిదారుల సంఖ్య, పథకాల భౌతిక అమలు, రిజర్వేషన్ల తుది అమలు వంటి అంశాలను కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

పల్లె పండుగ 3.0

మొదటి పేజి తరువాయి

పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు

సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి 'పల్లె పండుగ 3.0'ను విజయవంతం చేయాలి" అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి..

మొదటి పేజి తరువాయి

ప్రభావిత జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు మోహరింపు
ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాజ్‌వేలు దాటవద్దని హెచ్చరిక

ఈ నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం



భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 40 అడుగులకు చేరింది. కూనవరం వద్ద 14.8 మీటర్లు, పోలవరం వద్ద 9.98 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం సర్ అర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5.61 లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతోంది. వరద గరిష్ఠ స్థాయికి చేరిన అనంతరం క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు.వరద ప్రభావిత జిల్లాల్లో అత్యవసర సహాయక చర్యల నిమిత్తం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కల్వర్టులు, కాజ్‌వేల వద్ద ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు.

ఎన్ఆర్ఐల కోసం శ్రీవారి హుండీ నాణేలు..

మొదటి పేజి తరువాయి

టీడీపీ హయాంలో మొదలై ఆగిపోయిన కార్యక్రమానికి మళ్లీ జీవం
ప్రస్తుతం 20 డాలర్ల విలువైన అమెరికా నాణేల బాక్సుల విక్రయం
తాడేపల్లి కార్యాలయంలో నాణేలు పొందవచ్చన్న ఏపీఎన్ఆర్టీ అధ్యక్షుడు

అసలేంటీ కార్యక్రమం?

తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తులు, ముఖ్యంగా విదేశాల్లో స్థిరపడినవారు, హుండీలో విదేశీ కరెన్సీ నోట్లతో పాటు నాణేలను కూడా కానుకగా సమర్పిస్తుంటారు. అయితే, ఆర్బీఐ నిబంధనల ప్రకారం బ్యాంకులు విదేశీ కరెన్సీ నోట్లను మాత్రమే స్వీకరిస్తాయి కానీ నాణేలను తీసుకోవు. దీంతో టీటీడీ వద్ద ప్రతీ ఏటా పెద్ద మొత్తంలో విదేశీ నాణేలు నిల్వ ఉండిపోతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా, ఈ నాణేలను టీటీడీ నుంచి కొనుగోలు చేసి ఎన్ఆర్ఐలకు అందించాలనే వినూత్న ఆలోచనతో 2019కి ముందు నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీఎన్ఆర్టీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆ సమయంలో సుమారు రూ.10 లక్షల విలువైన అమెరికా నాణేలను టీటీడీ నుంచి కొనుగోలు చేసింది.

ఐదేళ్లుగా నిలిచిపోయిన కార్యక్రమం

2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కార్యక్రమం పూర్తిగా నిలిచిపోయింది. దీంతో అప్పట్లో కొనుగోలు చేసిన నాణేలన్నీ ఏపీఎన్ఆర్టీ సొసైటీ వద్దనే ఉండిపోయాయి. తాజాగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో, ఏపీఎన్ఆర్టీ సొసైటీ ఈ కార్యక్రమానికి మళ్లీ జీవం పోసింది. శ్రీవారి పాదాల చెంతకు చేరిన ఈ నాణేలను పవిత్రమైనవిగా భావించే ఎన్ఆర్ఐలకు అందించాలని నిర్ణయించింది.

ప్రస్తుతం అమెరికా నాణేలు అందుబాటులో..

ఈ నాణేలను అందమైన బాక్సులలో ప్యాక్ చేసి సిద్ధంగా ఉంచారు. ప్రస్తుతానికి అమెరికా డాలర్ నాణేలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని ఏపీఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరు రవి కుమార్ తెలిపారు.

విజయవాడలో విషాద ఘటన..



మొదటి పేజి తరువాయి

సీఐ మృతితో పోలీసు శాఖలో తీవ్ర విషాదం
కుటుంబ సభ్యులు, సహోద్యోగుల కన్నీరుమున్నీరు

విపరాల్లోకి వెళితే, ఆదివారం సచివాలయ ఉద్యోగులు తలపెట్టిన ఆందోళన కార్యక్రమం నేపథ్యంలో విజయవాడ వ్యాప్తంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ భద్రతా ఏర్పాట్లలో భాగంగా సీఐ అహ్మద్ అలీ తన సిబ్బందితో కలిసి గాంధీ నగర్‌లోని ధర్నా చౌక్ వద్ద విధుల్లో పాల్గొన్నారు. పరిస్థితిని పర్యవేక్షిస్తూ, చురుకుగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఆయనకు హఠాత్తుగా ఛాతీలో నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు.వెంటనే అప్రమత్తమైన సహచర సిబ్బంది, ఇతర అధికారులు ఆయనను హుటాహుటిన విజయవాడలోని ఆంధ్రా హాస్పిటల్ కు తరలించారు. అత్యవసర విభాగంలో వైద్యులు ఆయనకు తక్షణ చికిత్స అందించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే, అప్పటికే ఆయన పరిస్థితి విషమించడంతో చికిత్స ఫలించక తుదిశ్వాస విడిచారు.విధి నిర్వహణలోనే ఒక సమర్థుడైన అధికారి ప్రాణాలు కోల్పోవడం పోలీసు వర్గాలను తీవ్రంగా కలిచివేసింది. సీఐ అలీ మరణవార్త తెలియగానే ఆయన కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయనతో కలిసి పనిచేసిన సహచర అధికారులు, సిబ్బంది ఈ ఘటనతో దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతి పట్ల పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. నిత్యం విధులకు అంకితభావంతో పనిచేసే అధికారిని కోల్పోయామని సహచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అక్టోబరు 12 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

మొదటి పేజి తరువాయి

ధ్వజారోహణం, ధ్వజావరోహణం లేకుండా జరగనున్న ఉత్సవాలు
వాహన సేవల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసిన టీటీడీ

ఉత్సవాల్లో భాగంగా స్వామివారు ప్రతిరోజూ ఉదయం, రాత్రి వేళల్లో వివిధ వాహనాలపై మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబరు 16న అత్యంత కీలకమైన గరుడ వాహన సేవ, అక్టోబరు 19న స్వర్ణరథం, అక్టోబరు 20న చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. సాధారణంగా ఉదయం వాహన సేవలు 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి సేవలు 7 నుంచి 9 గంటల వరకు జరుగుతాయి. అయితే, గరుడ వాహన సేవ మాత్రం అక్టోబరు 16న సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 11:30 గంటల వరకు కన్నుల పండువగా జరగనుంది.

నవరాత్రి బ్రహ్మోత్సవాల వాహన సేవల పూర్తి షెడ్యూల్:

అక్టోబరు 11: అంకురార్పణం (రాత్రి 7 నుంచి 9 గంటల వరకు)
అక్టోబరు 12: బంగారు తిరుచ్చి ఉత్సవం (ఉదయం 9 గంటలకు), పెద్దశేష వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 13: చిన్నశేష వాహనం (ఉదయం 8 గంటలకు), హంస వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 14: సింహ వాహనం (ఉదయం 8 గంటలకు), ముత్యపుపందిరి వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 15: కల్పవృక్ష వాహనం (ఉదయం 8 గంటలకు), సర్వభూపాల వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 16: మోహినీ అవతారం (ఉదయం 8 గంటలకు), గరుడ వాహనం (సాయంత్రం 6:30 గంటలకు)
అక్టోబరు 17: హనుమంత వాహనం (ఉదయం 8 గంటలకు), పుష్పక విమానం (సాయంత్రం 4 గంటలకు), గజ వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 18: సూర్యప్రభ వాహనం (ఉదయం 8 గంటలకు), చంద్రప్రభ వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 19: స్వర్ణరథం (ఉదయం 7 గంటలకు), అశ్వ వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 20: చక్రస్నానం (ఉదయం 6 గంటలకు)
అక్టోబరు 20వ తేదీ ఉదయం జరిగే చక్రస్నానంతో ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

జాతీయస్థాయిలో మెరిసిన ఏపీ

మొదటి పేజి తరువాయి


డిజిటల్ పాలనలో ఏపీ ప్రగతికి ఇది నిదర్శనమని వ్యాఖ్య
అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రచారానికి దక్కిన ప్రతిష్ఠాత్మక గుర్తింపు

విపరాల్లోకి వెళితే, అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి చేపట్టిన డిజిటల్, సోషల్ మీడియా ప్రచారం, అవగాహన కార్యక్రమానికి గాను ఏపీడీసీకి గోల్డ్ అవార్డు దక్కింది. దేశవ్యాప్తంగా అత్యంత పరిమిత సంఖ్యలో ప్రకటించిన గోల్డ్ అవార్డులలో ఒకటి మన రాష్ట్రానికి దక్కడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. ఈ గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వినియోగంలో ఎంత ముందుందో చాటుతోందని అన్నారు.అదేవిధంగా, మీడియా అక్రిడిటేషన్, మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం సమాచార, పౌర సంబంధాల శాఖకు సిల్వర్ అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా ఇచ్చిన 30 సిల్వర్ అవార్డుల్లో ఏపీకి ఒకటి దక్కడం హర్షణీయమని చంద్రబాబు తెలిపారు.సాంకేతిక ఆధారిత పాలన, డిజిటల్ ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న పురోగతికి ఈ జాతీయ స్థాయి గుర్తింపు ఒక నిదర్శనమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ విజయం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ గర్వకారణమని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను ప్రోత్సహించారు.

భారత రైల్వేలో కొత్త శకం..


మొదటి పేజి తరువాయి

సాంప్రదాయ డీజిల్ ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఇందుకోసం డ్రైవింగ్ పవర్ కార్స్ (ణూజ) ఇంజిన్లను డీజిల్-ప్లస్-ఎల్ఎన్‌జీ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్‌గా అభివృద్ధి చేశారు. సబర్మతి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ డిపోలో 1,400 హార్స్‌పవర్ సామర్థ్యం గల రెండు డీపీసీలను ఈ కొత్త విధానానికి మార్చారు.



అమ్మినవారిపై కేసులు సరే.. అనుమతిచ్చిన ప్రక్రియపై విచారణేది?

- 151ను 150గా చూపారంటున్న రెవెన్యూ.. మరి పర్మిషన్ ఎలా వచ్చింది?
- 2020లోనే డీజీపీస్ సర్వేలో రేగులకుంట ఆక్రమణ గుర్తింపు
- 372.5 గజాలకు స్టిల్ట్+5 అంతస్తుల అనుమతి.. సైట్‌ను పరిశీలించిందెవరు?



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

From
K. Mahipal Reddy,
The Dy. Collector & Tahsildar,
Serilingampally Mandal.

To
The Station House Officer,
Miyapur PS.


Lr.No.B/1140/2025 Dt. 26.09.2026

Sir,

Sub: Encroachments - Government lands – Rangareddy District – Serilingampally Mandal – Hafeezpet village - Encroachment of Government Shikam Land in Sy.No. 151 of Regula Kunta – Request to book criminal cases against encroachers – Requested – Reg.

Ref: 1. An adverse News item published in V6 Toli Velugu News Paper on 22.09.2025 & 24.09.2025.
2. The Hon'ble High Court order dated. 24.11.2023 passed in W.P. No. 32346 of 2023 filed by M/s. Sri Rama Constructions.
3. Report of the Mandal Girdawar, Serilingampally Mandal dated.13.01.2026.
4. A/o. Sri. Kasireddy Bhasker Reddy, Dated. 28.01.2026.
5. This office notice even dated. 02.02.2026 under WALTA Act.
6. The Hon'ble High Court order dated. 10.02.2026 passed in W.P. No. 4217 of 2026 filed by M/s. Sri Rama Constructions.
7. This office Memo even dated. 27.02.2026.
8. The report of the Mandal Surveyor, Serilingampally Dt. 08.05.2026.
9. This office Notice even dated. 11.05.2026 U/s. 7 of the LE Act to M/s. Sri Rama Constructions.
10. Report of the Mandal Girdawar, Serilingampally Dt.13.05.2026.
11. This office orders & Form-VI passed under provisions of LE Act even dated. 25.05.2026.
12. The Hon'ble High Court order dated. 25.08.2026 passed in W.P.No. 28257 of 2026 filed by M/s. Sri Rama Constructions.
13. This office Notice U/s 7 of the Act even dated. 05.09.2026.
14. Reply of M/s Sri Rama Constructions dated.07.09.2026.
15. This office orders & Form-VI passed under provisions of LE Act even dated. 23.09.2026.

....




Development agreement holder i.e., Sri. V. Srinivasa Rao S/o Late V. Anjaneyulu, Managing Partner of M/s. Sri Rama Constructions and also against first Vendor i.e., M/s. The Deepthi Sree Co-operative House Building Society Limited rep. by its Secretary Sri. K.V.R.I. Sharma S/o K.V.R Anjaneya Sharma and subsequent vendors i.e., Sri. G. Venkat Shiva Prasad, DV Venkata Manga Lakshmi, Pinnamaneni Srinu, Sampath Karri and Mamillapalli Srinivasa Rao who fraudulently executed registered documents transferring the rights by showing the location of Government land in Survey No. 151 of Hafeezpet village, on ground under guise of adjacent patta land in Survey No. 150, and send a copy of FIR to this office, for office records purpose.

Yours faithfully,
Dy. Collector & Tahsildar,
Serilingampally Mandal

Copy submitted to the Assistant Commissioner of Police, Miyapur Division, for taking necessary action in the matter.

Copy submitted to the Dy. Commissioner of Police, Madhapur Zone, Cyberabad Commissionerate, for faovur of kind information.

Copy submitted to the Revenue Divisional Officer, Rajendranagar Division, for favour of kind information.
Copy submitted to the District Collector, Rangareddy District for favour of kind information.



In this context, as per the provisions laid under sub-section (1) of Section 6 of the T.S. Land Encroachment Act 1905, proceedings and Notice in Form-VI have been issued directing to evict the illegal encroachment by building structure which is being taking up by M/s. Sri Rama Constructions Rep. by Sri. V. Srinivasa Rao S/o Late V. Anjaneyulu in Government land bearing in Sy. No. 151 to an extent of 372.5 Sq. Yds., of Hafeezpet Village, Serilingampally Mandal, Ranga Reddy District.

Keeping view of the above, in order to protect the interest of the Government, it is requested to take immediate steps to cancel / revoke the building permission issued vide 3476/GHMC/SLP/2023-BP, dated. 17.09.2023 in respect of said illegal structure bearing Plot No. 513/2, 513/3 & 516 of 372.5 Sq Yards situated at Survey No. 151 is taken up by M/s. Sri Rama Constructions Rep. by Sri. V. Srinivasa Rao S/o Late V. Anjaneyulu, so as to take further action in the matter.

Treat this as MOST URGENT.

Yours faithfully,
Dy. Collector & Tahsildar,
Serilingampally Mandal

Encl: (Copy of [illegible])

Copy submitted to the Zonal Commissioner, Serilingampally Zone, Cyberabad Municipal Corporation for favour of kind information and necessary action.

Copy submitted to the Commissioner, Cyberabad Municipal Corporation for favour of kind information.

Received and Entered in Board Section Clerk Miyapur, Circle-48 Zone, GMC

ISSUED UNDER RTI ACT 2005





సీజ్ జరిగినప్పుడు



ప్రస్తుతం

కోరారు.అంతకుముందు ఫిబ్రవరి 11న హెచ్ ఎం డి ఎ కూడా సర్వే నంబర్ 151 రేగులకుంట ప్రభుత్వ చెరువు భూమిలో అక్రమ నిర్మాణంపై అందిన ఫిర్యాదును సిఎంసీ కమిషనర్‌కు పంపి పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. అనంతరం రెవెన్యూ శాఖ ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ యాక్ట్ కింద వరుసగా నోటీసులు, సర్వేలు, ఉత్తర్వుల ప్రక్రియ చేపట్టి, సంబంధిత భవన అనుమతిని రద్దు చేయాలని మున్సిపల్ యంత్రాంగాన్ని కోరినట్లు అందుబాటులో ఉన్న పత్రాలు వెల్లడిస్తున్నాయి.





GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

From
K. Mahipal Reddy,
The Dy. Collector & Tahsildar,
Serilingampally Mandal.

To
The Dy. Commissioner,
Miyapur Circle-49,
Cyberabad Municipal Corporation.


Lr.No.B/1140/2025 Dt. Dy. .09.2026

Sir,

Sub: Land Encroachment Act, 1905 - Government lands – Rangareddy District – Serilingampally Mandal – Hafeezpet village - Encroachment of Government Shikam Land in Sy. No. 151 of Regula Kunta – Hon'ble High Court orders dated.10.02.2026 in WP No. 4217 of 2026 – Certain direction issued – Enquiry conducted – Action initiated under provisions of the Land Encroachment Act, 1905 - Orders passed – Petition of Sri. V. Srinivas Rao - Request to cancel/ revoke the building permission issued if any - Reg.

Ref: 1. An adverse News item published in V6 Toli Velugu News Paper on 22.09.2025 & 24.09.2025.
2. The Hon'ble High Court order dated. 24.11.2023 passed in W.P. No. 32346 of 2023 filed by M/s. Sri Rama Constructions.
3. Report of the Mandal Girdawar, Serilingampally Mandal dated.13.01.2026.
4. A/o. Sri. Kasireddy Bhasker Reddy, Dated. 28.01.2026.
5. This office notice even dated. 02.02.2026 under WALTA Act.
6. The Hon'ble High Court order dated. 10.02.2026 passed in W.P. No. 4217 of 2026 filed by M/s. Sri Rama Constructions.
7. This office Memo even dated. 27.02.2026.
8. The report of the Mandal Surveyor, Serilingampally Dt. 08.05.2026.
9. This office Notice even dated. 11.05.2026 U/s. 7 of the LE Act to M/s. Sri Rama Constructions.
10. Report of the Mandal Girdawar, Serilingampally Dt.13.05.2026.
11. This office orders & Form-VI passed under provisions of LE Act even dated. 25.05.2026.
12. A/o. Sri. V. Srinivas Rao dated.10.06.2026.
13. This office letter even dated. 06.07.2026.
14. The District Survey Officer, Survey & Land Records, RR District Lr No. A1/1136/2026 Dated. 07.2026, received on 27.07.2026

ISSUED UNDER RTI ACT 2005



To
The Revenue Divisional Officer,
Rajendrangar Division,
Ranga Reddy District.

Date:-10-09-2026

Sir,

Sub:- Land – Ranga Reddy District – Rajendranagar Division – Serilingampally mandal – Hafeezpet village encroachment in Sy.No.151 - Report – called for - submitted – Regarding.

Ref:- 1.R/o Sri.K.Bhaskar Reddy, "Janam kosam", Dt.12-08-2020.
2.Endorsement of R.D.O, Rajendranagar, in file No.D/1682/2020.

***


In compliance with the endorsement on the reference cited, I have proceeded to Hafeezpet village Sy.No.151 along with Mandal surveyor Serilingampally Mandal perambulated Sy.No.151 of Hafeezpet and Sy.No.101 of Miyapur villages with the help of village maps, the surrounding areas are covered with structures therefore manual survey was not feasible on the ground therefore we have utilized the DGPS instrument, for obtaining the data, after picking up the data on the ground, the data was superimposed on the digitized village map of Hafeezpet and Layout of Sy.No.150 prepared a detailed sketch showing encroachments in Sy.No.151 (Regula kunta) of Hafeezpet village as per the ground possession there is an encroachment by neighboring plot owners (plots in Sy.No.150) about 1202 Sq.Yads.in Sy.No.151 of Hafeezpet village.

A detailed sketch showing encroachment by each plot owner is prepared and enclosed herewith for you further action.

Thanking you madam,

Yours Faithfully,
B. Kavaling
Deputy Inspector of Survey,
Rajendranagar Division.

Dupty Insp. (Inspector)
on 14/9/2026



hmda Hyderabad Metropolitan Development Authority
Swarnajayanthi Commercial Complex, HUDA Building Ameerpet - 500082

Lr.No.1494/CA Unit/Plg/HMDA/2026, Dt:11.02.2026

To
The Commissioner,
GHMC, CC Complex, Tank Bund Rd,
Lower Tank Bund, Adarsh Nagar, Hyderabad,
Telangana 500063.

Sir,

Sub: HMDA – Plg – Representation received - Request to immediate stop and Demolition of Illegal Construction on Government lake Land (Regulakuta) pertaining to Sy No.151 of Hafeezpet Village, Serilingampally Mandal - Reg.

Ref: Representation of Sri. Kasireddy Bhaskara Reddy President, Janam Kosam dt.28.01.2026 and received by CA Unit on dt.05.02.2026.

*****

Kind attention is invited to the subject and reference cited.

The original copy of the letter vide reference cited is hereby forwarded with a request to examine and take necessary action in the matter, since the site under reference falling in GHMC jurisdiction.

Encl: (As above)

Yours faithfully,
For Metropolitan Commissioner/
Chief Planning Officer(RR)

Copy to
Sri. Kasireddy Bhaskara Reddy
President, Janam Kosam,
#2-45/1/101, V.R Residency,
Gauthaminagar, Chandanagar.
Hyderabad-500050.
Ph No.9618442244.


With a request to approach Commissioner, GHMC in the matter.

సామాన్యుడి అస్త్రం / శేరిలింగంపల్లి :

హఫీజ్‌పేట రేగులకుంట ప్రభుత్వ శిఖం భూమిలో నిర్మాణం వ్యవహారం ఇప్పుడు కేవలం ఆక్రమణకే పరిమితం కావడం లేదు. ప్రభుత్వ భూమి గ్రౌండ్ లొకేషన్‌ను పక్కనున్న పట్టా సర్వే నంబరుగా చూపి రిజిస్టర్డ్ పత్రాలు చేశారని రెవెన్యూ శాఖే పేర్కొంటున్న వేళ.. అదే స్థలానికి ఐదంతస్తుల భవన నిర్మాణ అనుమతి ఎలా వచ్చింది? అన్న ప్రశ్న ఇప్పుడు కీలకంగా మారింది.2020 సెప్టెంబర్‌లో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్‌తో కలిసి డీజీపీస్ ద్వారా పరిశీలించి, హఫీజ్‌పేట సర్వే నంబర్ 150లోని ప్లాట్ల యజమానుల ఆక్రమణ సర్వే నంబర్ 151 రేగులకుంటలో సుమారు 1,202 గజాల మేర ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. మరోవైపు వివాదాస్పద నిర్మాణానికి సంబంధించిన పత్రాల్లో ప్లాట్ నంబర్లు 513/2, 513/3, 516లోని భాగాలను కలిపి 372.5 గజాలను సర్వే నంబర్ 150లో ఉన్నట్లు చూపించారు. ఇదే స్థలానికి స్టిల్ట్+5 అంతస్తుల నిర్మాణానికి అనుమతి మంజూరైనట్లు అందుబాటులో ఉన్న పర్మిషన్ పత్రాలు సూచిస్తున్నాయి.ఈ వ్యవహారంలో 2026 సెప్టెంబర్ 26న శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ మియాపూర్ పోలీసులకు రాసిన లేఖ మరింత కీలకంగా మారింది. సర్వే నంబర్ 151లోని ప్రభుత్వ భూమి గ్రౌండ్ లొకేషన్‌ను పక్కనున్న పట్టా భూమి సర్వే నంబర్ 150గా చూపుతూ రిజిస్టర్డ్ పత్రాల ద్వారా హక్కులు బదిలీ చేశారని పేర్కొంటూ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ హోల్డర్‌తో పాటు మొదటి, తదుపరి విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని

పైవేటు వ్యక్తులపైనే చర్యలా.. అధికారుల పాత్రేది?'

ఈ వ్యవహారంపై 'జనం కోసం' అధ్యక్షుడు కాసిరెడ్డి భాస్కర్‌రెడ్డి పలు ప్రశ్నలు లేవనెత్తారు. 2020లోనే ప్రభుత్వ సర్వే విభాగం డీజీపీస్ తో ఆక్రమణను గుర్తిస్తే, 2023లో భవన అనుమతి ఇచ్చే సమయంలో ఆ రికార్డులను ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. 372.5 గజాల స్థలం నిజంగా సర్వే నంబర్ 150లోనే ఉందా? హద్దులు, గ్రౌండ్ లొకేషన్, అప్రోచ్ రోడ్డును ఎవరు నిర్ధారించారు? సైట్ ఇన్‌స్పెక్షన్ జరిగిందా? జరిగితే అధికారుల నివేదిక ఏమిటి? అని ప్రశ్నించారు.ప్రైవేటు వ్యక్తులపై క్రిమినల్ చర్యలు కోరుతున్న అధికారులు, అదే స్థలానికి అనుమతి చేరిన ప్రక్రియలో అధికారుల పాత్రను కూడా విచారించాలని, పూర్తి పర్మిషన్ ఫైల్‌తో పాటు సైట్ ఇన్‌స్పెక్షన్ నివేదికను బయటపెట్టి బాధ్యత ఎవరిదో తేల్చాలని భాస్కర్‌రెడ్డి డిమాండ్ చేశారు.



సిరిసిల్ల వెళుతున్న రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు ముందు కేటీఆర్ బహిరంగ లేఖ
- 8 వేల ఎకరాల భూమి ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- నేతన్నల బకాయిలు చెల్లించి, నిలిచిన పథకాలు పునరుద్ధరించాలని ప్రశ్న
- రైతు బంధు, రుణమాఫీ హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరిన కేటీఆర్
- కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు తేదీలను ప్రకటించాలని నిలదీత

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్ల తర్వాత తొలిసారిగా సిరిసిల్ల నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నలతో స్వాగతం పలికారు. కేవలం రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలకు పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘమైన బహిరంగ లేఖను విడుదల చేశారు.

8 వేల ఎకరాల భూమిపై శ్వేతపత్రం ఏది?

అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పడం నిరాధారమని కేటీఆర్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూ పంపిణీ జరిగిందని, అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో 204 ఎకరాలు మాత్రమేనని స్పష్టం చేశారు. "ఆ 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? స్వాధీనం చేసుకున్న 2,400 ఎకరాలు ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్‌లో ఉన్నాయి? ఆ వివరాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. రుజువు చేయలేకపోతే సిరిసిల్ల ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

నేతన్నల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?

బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లతో నేతన్నలకు రూ.3,313 కోట్ల విలువైన పని కల్పించి, వారి ఆదాయాన్ని రూ.20 వేలకు పెంచామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి, ఇతర ఆర్డర్లను దళారులకు కట్టబెట్టి నేతన్నల ఉపాధిని దెబ్బతీసిందని ఆరోపించారు.



పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి గ్రీన్‌సిగ్నల్

అర్హత ఉన్న ఆస్తుల క్రమబద్ధీకరణ
22 ఏ సమస్యల పరిష్కారానికి ఫాస్ట్‌ట్రాక్ విధానం
మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)



రాష్ట్రంలో పెండింగ్ భూ సమస్యలపై ప్రభుత్వం(మరో కీలక నిర్ణ యం తీసుకుంది. దశాబ్దాలుగా వివిధ కారణాలతో పరిష్కారానికి నోచుకోని అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) దరఖాస్తులకు మోక్షం కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిఆదివారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. యూఎల్‌సీ పెండింగ్ దరఖాస్తుల విషయంలో 2016 సంవత్సరంలో జీవోలు జారీ చేసినప్పటికీ, అప్పట్లో అధికారంలో ఉన్న ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని పేర్కొన్నారు. ఫలితంగా వేలా ది దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉండిపోయినట్టు తెలిపారు. తమ ప్రభుత్వం స్పందించి యూఎల్‌సీ దరఖాస్తుల పరిష్కారం కోసం తాజా గా మెమో నం.48062 ద్వారా మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. జీవో నెం.455, 456, 747, 92 పరిధిలో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా భూ సమస్యలపై ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఇందులో భాగంగానే 22ఏకు సంబంధించిన అంశాలపైన దృష్టి సారించిందన్నారు. 22ఏ సమస్యలపై ఇప్పటికే మూడు కీలక నిర్ణయాలు తీసుకుందని, జీవో 118, జీవో 76లకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసిందని వెల్లడించారు.22ఏ జాబితాలో ఆస్తులు ఉన్నప్పటికీ.. ప్రభుత్వ తాజా నిర్ణయంతో జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, డీటీసీపీ, మున్సిపాలిటీల అనుమతులు పొందిన ఇండ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అడ్డంకులు తొలగిపోయాయని పేర్కొన్నారు. 22ఏకు సంబంధించిన మిగితా అంశాలను కూడా ఫాస్ట్రాక్ విధానంలో దశలవారీగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

టీపీఎస్‌లతో నాణ్యమైన విద్య



స్టేయూటీఎస్ గళం వందేళ్లు వినిపించాలి
ఎస్టీయూటీఎస్ వైభవోత్సవంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు (టీపీఎస్) ()ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఆరుట్ల స్కూ ల్ ముందు నో అడ్మిషన్ బోర్డులు పెట్టడం ప్రభుత్వ విద్యపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆదివా రం హైదరాబాద్ నాగోల్‌లోని శు భం కన్వెన్షన్‌లో ఎస్టీయూ (స్టేట్ టీచర్స్ యూనియ న్)టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జి.సదానందంగౌ డ్, ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ ఆధ్వర్యంలో ఎస్టీయూటీఎస్ 80 వసంతాల వైభ వోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబుతో పా టు సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థులు ప్ర పంచంతో పోటీ పడేలా విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకువస్తున్నామని తెలిపా రు. ఆర్థిక సమస్యలున్నా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తెలిపారు.బదిలీలు, పదోన్నతులను చేపట్టామని, 10 వేల టీచర్ పో స్టులను భర్తీ చేశామని గుర్తు చేశారు. రూ.25 వేల కోట్లు ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను రూ.11 వేలకు తగ్గించామన్నారు. హెల్త్ కార్డులిచ్చి ప్రైవేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. డీఏ, పీఆర్సీపై పభుత్వం సానుకూ లంగా ఉందన్నారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు అంటే ప్రభుత్వానికి ప్రేమ, గౌరవం ఉందని, వారుకూడా అదే విధంగా మెలగా లని కోరారు. ఎస్టీయూటీఎస్ 80 ఏళ్ల ప్రస్తా నం స్ఫూర్తిదాయకమని, యూని యన్ ప్రజాస్వామిక గళం వందేళ్లు వినిపిం చాలని పేర్కొన్నారు. యూనియన్ నేతలకు అభినందనలు తెలిపారు. సీపీఐ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దు తూనే తమ సమస్యలపై, హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు.

హక్కుల సాధనలో విశ్రమించం

ఎందరో ఉపాధ్యాయ నేతల త్యాగాలతో నేడు అనేక ప్రయోజనాలు, హక్కులు పొం దుతున్నామని, వారి బాటలో నడవడమే వారికి మనం ఇచ్చే నివాళి అని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సదానందంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ అన్నారు. ఉపాధ్యాయులకుఎస్టీయూ మరింత చేరువై ఐక్య ఉద్యమాలకు నేతృత్వం వహిస్తూ 2 డీఏలు పొందామని, పీఆర్సీ కూడా పొందే అవకాశం ఉందన్నారు. జేఏసీ పోరాటం ఆగదుజేఏసీ చైర్మన్, సెక్రటరీ జనరల్ మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్‌లు పరిష్కరించేంత వరకు జేఏసీ పోరాటం ఆగదని, ఆగలేదని తెలిపారు. గతంలో సీఎంతో మాట్లాడే పరిస్థితి ఉండేది కాదని, కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను వింటోందని, నిరసనలు తెలిపే స్వేచ్ఛా ఉందన్నారు. ప్రభుత్వానికి ఉద్యోగులంటే భయం ఉండాలి.. ఉద్యోగులకు ప్రభుత్వం అంటే భయం ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎస్టీయూ పూర్వ అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి సాబేర్ ఆలీ, ఉమ్మడి రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కత్తి నరసింహారెడ్డి, ఏపీ, తెలంగాణ ఎస్టీ యూ నాయకులు భారీగా పాల్గొన్నారు.

చిట్టీల పేరుతో మోసం.. రూ. 10 కోట్లతో పరారైన ప్రభుత్వ టీచర్

సూర్యాపేట జిల్లాలో ఘటన
కుటుంబంలో కలిసి పరారు కావడంతో వెలుగులోకి
12 గ్రామాల ప్రజలు, బంధువుల నుంచి భారీగా డబ్బు సేకరణ
పక్కా ప్లాన్‌తో భూములు అమ్మి,
హైదరాబాద్‌లో డ్రామా ఆడి పరారీ

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

చిట్టీల పేరుతో ప్రజల నుంచి రూ.10 కోట్లకు పైగా వసూలు చేసిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుటుంబం కలిసి పరారైన ఘటన సూర్యాపేట జిల్లాలో కలకలం రేపింది. బాధితులు శనివారం జిల్లా ఎస్పీ నరసింహను కలిసి ఫిర్యాదు చేయడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది.చివ్వెంల మండలం ఏనేగండి తండాకు చెందిన ఓ వ్యక్తి, ఆత్మకూర్ (ఎస్) మండలం శెట్టిగూడెం పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్నాడు. సూర్యాపేటలోని విద్యానగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తూ, ఆరేళ్లుగా చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. తన సొంత తండాతో పాటు చుట్టుపక్కల 12 గ్రామాల ప్రజలు, బంధువులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వద్ద నమ్మకంగా ఉంటూ డబ్బులు కట్టించుకున్నాడు.ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష నుంచి రూ.1.30 కోట్ల వరకు వసూలు చేశాడు. కొందరికి ప్రామిసరీ నోట్లు రాసి ఇవ్వగా, మరికొందరికి నెలవారీగా అధిక లాభాలు ఇస్తానని నమ్మించాడు. ఇలా రూ.10 కోట్లకు పైగా సమీకరించాడు. అయితే, ఏడాదిగా డబ్బులు తిరిగి చెల్లించాలని బాధితులు ఒత్తిడి చేస్తుండటంతో వాయిదాలు వేస్తూ వస్తున్నాడు.ఈ క్రమంలోనే, పరారయ్యేందుకు పక్కా ప్రణాళిక రచించాడు. తనకున్న 4 ఎకరాల భూమిలో ఎక్కువ భాగాన్ని ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించి, తన పేరిట కేవలం 13 గుంటలు మాత్రమే ఉంచుకున్నాడు. సుమారు పది రోజుల క్రితం, హైదరాబాద్‌లో ఓ ముఖ్యమైన వ్యక్తిని కలవాలని చెప్పి ఇద్దరు గ్రామస్థులను తనతో తీసుకెళ్లాడు. అక్కడ ఓ హోటల్‌లో కూర్చుని తాను అప్పుల్లో కూరుకుపోయానని చెప్పి, ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లిపోయాడు. ఆ తర్వాత తిరిగి రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు, సూర్యాపేట, తండాలోని అతడి ఇళ్లకు వెళ్లి చూడగా తాళాలు వేసి ఉన్నాయి. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ సాధనకు బాపూ జీవితం అంకితం



కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలి: దత్తాత్రేయ

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఆత్మీయ అతిథులుగా ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, పలు కార్పొరేషన్ల చైర్మన్లు దూడెం వెంకటరమణ, జక్కని అనిత, అనిల్‌కుమార్, మెట్టు సాయికుమార్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివ?సగౌడ్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తదితరులు హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. పదవులు, రాజకీయ భవిష్యత్తు కంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షలకే ప్రాధాన్యం ఇచ్చిన త్యాగశీలి బాపూజీ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఐదుగురు పద్మశాలీ ఎమ్మెల్యేలు గెలవాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ. స్వరాష్ట్రం కోసం పలు త్యాగాలు చేసిన గొప్ప నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కాగా బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో జలదృశ్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వడమే సరైన నివాళి అన్నారు.చేనేత రంగం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు గణనీయమైనవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ కోసం రాజీ లేని పోరాటం చేశారని కాంగ్రెస్ నేత వీహెచ్ .. ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాళులు అర్పించారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం సాధించే వరకు తమ ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ పేర్కొన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్లస్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాధం, బీసీ రాజ్యాధికార సమితి సీఈఓ పోశాల సరస్వతి, పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

'అమ్మకు అక్షరమాల'పై వయోజన మహిళల ఆసక్తి



రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో చేపట్టిన 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమంపై స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు ఆసక్తి చూపుతున్నారు. ఏళ్ల తరబడి అక్షరాలకు దూరంగా ఉన్న వయోజన మహిళలు ఇప్పుడు తమ జీవితాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నారు.
ఉల్లాస్ పరీక్షకు 6.32లక్షల మంది హాజరు
ఇందులో ఉత్తీర్ణులైన వారికి పదోతరగతి పరీక్షరాసే అవకాశం: సీతక్క

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో చేపట్టిన 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమంపై స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు ఆసక్తి చూపుతున్నారు. ఏళ్ల తరబడి అక్షరాలకు దూరంగా ఉన్న వయోజన మహిళలు ఇప్పుడు తమ జీవితాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నారు. తెలుగు అక్షరాలను గుర్తించలేని స్థితి నుంచి చదవడం, రాయడం, లెక్కలు చేయడం నేర్చుకున్న మహిళలు ఉల్లాస్ పరీక్షకు ఉత్సాహంగా హాజరయ్యారు. అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసట?సమెంట్ టెస్ట్‌కు 6.32 లక్షల మంది వయోజన మహిళలు హాజరయ్యారు.ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 5.32 లక్షల మంది మహిళలు, పట్టణ ప్రాంతాల్లో లక్షమంది పరీక్ష రాశారు. 2025-26 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా 13 లక్షల మంది వయోజన మహిళా నిరక్షరాస్యులకు 100 రోజులపాటు విద్యాకేంద్రాల్లో ఈ ఏడాది శిక్షణ అందించారు. కాగా, ఉల్లాస్ పరీక్షరాసిన ఎస్‌హెచ్‌జీ, ఇతర వయోజన మహిళలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అభినందనలు తెలిపారు.

372 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన మంత్రి లోకేశ్



అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ () 372 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. తాడేపల్లి మండలం కుంచనపల్లిలో 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం నిర్వహించారు. శ్రీ శ్రీనివాస కన్వెన్షన్స్‌లో పట్టాల పంపిణీలో లోకేశ్ పాల్గొన్నారు. దీర్ఘకాలంగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న లబ్ధిదారులకు శాశ్వత పట్టాలను పంపిణీ చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పట్టాల సమస్య పరిష్కారానికి లోకేశ్ చర్యలు చేపట్టారు.ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు 80 శాతం పట్టాల సమస్య పరిష్కారమైందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. మిగిలిన కేంద్ర ప్రభుత్వ భూముల సమస్యల పరిష్కారానికి సంప్రదింపులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. తొలి విడతలో 3,002 మందికి పట్టాలను పంపిణీ చేశారు. రెండో విడతలో 2,634 మందికి పట్టాలు అందజేశారు. మొదటి రెండు విడతల్లో దాదాపు రూ.2 వేల కోట్ల విలువైన భూములకు ఉచిత శాశ్వత పట్టాలను పంపిణీ చేశారు. అటవీ, ఇరిగేషన్, రెవెన్యూ, దేవాదాయ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ భూముల్లో నివసిస్తున్న పేదలకు హక్కులు కల్పించే చర్యలు చేపట్టారు. వివిధ శాఖల సమన్వయంతో భూముల సమస్యలను పరిష్కరించి పట్టాల పంపిణీని మంత్రి లోకేశ్ చేపట్టారు.

కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం: పల్లా శ్రీనివాసరావు



స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా విశాఖలో ఎన్డీఏ సమన్వయ సమావేశం
కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలన్న పల్లా
గ్రామస్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం
అనుకూలమైన అభ్యర్థులను గుర్తించాలని సమావేశంలో కీలక నిర్ణయం
టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కార్యాచరణను ముమ్మరం చేసింది. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సమన్వయం సాధించి, సమష్టిగా ముందుకు సాగేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు విశాఖలో కీలక సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నగరంలోని టీడీపీ జోనల్ కార్యాలయంలో ఈ భేటీని నిర్వహించారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి పార్టీల శ్రేణుల మధ్య సమన్వయమే విజయానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమన్వయ కమిటీలను మరింత చురుగ్గా మార్చాలని సూచించారు.స్థానిక సమస్యలు, ప్రజావసరాలపై పూర్తి అవగాహన ఉండి, ప్రజల్లో ఆదరణ కలిగిన అత్యంత అనుకూలమైన అభ్యర్థులను గుర్తించడంపై దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయిలోని రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అందుకు అనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకోవాలని నేతలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను చాటాలని, సమష్టి కృషితో ఘన విజయం సాధించాలని పల్లా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎం.ఏ. షరీఫ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విజయవాడలో సచివాలయ ఉద్యోగుల ఆందోళన..

విజయవాడలో సచివాలయ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత
ధర్నా చౌక్‌కు వెళ్లకుండా ఉద్యోగులను అడ్డుకున్న పోలీసులు, పలువురి అరెస్ట్
ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డీఎస్‌బీవీ స్వామి హామీ
రాజకీయ లబ్ధి కోసమే కొందరు ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆరోపణ
లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని ఉద్యోగుల స్పష్టీకరణ

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు విజయవాడలో చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. వేలాదిగా తరలివచ్చిన ఉద్యోగులను పోలీసులు అడ్డుకోవడంతో ధర్నా చౌక్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలపై ప్రభుత్వం స్పందిస్తూ, ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చింది.ఆదివారం ఉదయం, రాష్ట్ర నలుమూలల నుంచి సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో విజయవాడలోని గాంధీ నగర్ ధర్నా చౌక్‌కు చేరుకున్నారు. ఏడేళ్లుగా సచివాలయ సిబ్బందిగా పనిచేస్తున్నా, ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు, సౌకర్యాలు అందడం లేదని వారు



ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, ధర్నా చౌక్‌కు చేరుకోకముందే పోలీసులు వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, నిరసనకారులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసుల వలయాన్ని ఛేదించుకుని పలువురు ఉద్యోగులు ధర్నా చౌక్‌కు చేరుకోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ప్రభుత్వ వైఖరికి, పోలీసుల చర్యలకు వ్యతిరేకంగా ఉద్యోగులు నినాదాలు చేశారు.

ఉద్యోగుల ఆందోళనపై మంత్రి స్పందన

సచివాలయ ఉద్యోగుల ఆందోళనపై మంత్రి డీఎస్‌బీవీ స్వామి స్పందించారు. ఉద్యోగుల సంక్షేమం విషయంలో సంకీర్ణ ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు. సిబ్బంది రెగ్యులరైజేషన్, వారికి కల్పించాల్సిన సౌకర్యాల విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గతంలో జరగాల్సిన రెగ్యులరైజేషన్‌ను ప్రస్తుత ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. త్వరలో కొత్త పీఆర్సీ కమిషన్ వేయబోతున్నామని తీపి కబురు చెప్పారు.ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. వారి డిమాండ్ మేరకు సోషనల్ ఇంక్రిమెంట్ల దస్త్రం ఆర్థిక శాఖ పరిశీలనకు పంపామని వెల్లడించారు. అయితే, కొందరు వ్యక్తులు రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఆందోళన ముసుగులో సంఘ విద్రోహ శక్తులు చొరబడి హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం నుంచి స్పష్టమైన లిఖితపూర్వక హామీ లభించేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని ఉద్యోగ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ హామీలు, ఉద్యోగుల డిమాండ్ల నేపథ్యంలో ఈ వ్యవహారంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది.

ఏపీలో కరోనా శకం ముగిసినట్టేనా?.. మంత్రి సత్యకుమార్ కీలక ప్రకటన



గత 33 రోజులుగా ఏపీలో ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదన్న మంత్రి
ప్రస్తుతం రాష్ట్రంలో యాక్టివ్ కేసులు ఏవీ లేవని ప్రకటన
గత 94 రోజుల్లో 78 మందికి పాజిటివ్
పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామన్న మంత్రి

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో గత 33 రోజులుగా ఒక్క కొత్త కరోనా కేసు కూడా నమోదు కాలేదని, ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య సున్నాకు చేరుకుందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. ఈ పరిణామంతో రాష్ట్రం కరోనా మహమ్మారి నుండి దాదాపుగా విముక్తి పొందినట్లయింది.శనివారం మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ఆగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఒక్క పాజిటివ్ కేసు కూడా వెలుగు చూడలేదని ఆయన తెలిపారు. దీంతో వైద్యారోగ్య శాఖ వర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి.గత మూడు నెలల గణాంకాలను పరిశీలిస్తే.. జూన్ 24 నుంచి సెప్టెంబర్ 25 వరకు (94 రోజులు) రాష్ట్రవ్యాప్తంగా 1,086 కరోనా నమూనాలను పరీక్షించగా, కేవలం 78 మందికి మాత్రమే వైరస్ సోకినట్లు నిర్ధారణ అయిందని మంత్రి వివరించారు. వీరిలో 74 మంది ఇప్పటికే పూర్తిగా కోలుకుని ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారు. ఈ 94 రోజుల్లో ఏకంగా 66 రోజుల పాటు సున్నా కేసులు నమోదు కావడం గమనార్హం.రాష్ట్రంలో ఎక్కడా కూడా కరోనా కేసులు సమూహాలుగా (క్లస్టర్లుగా) నమోదైన దాఖలాలు లేవని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.

సాంబారులో బల్లి.. ఆసుపత్రి పాలైన 19 మంది విద్యార్థినులు



తుని ప్రభుత్వ బాలికల కళాశాల హాస్టల్‌లో ఘటన
భోజనం తిన్న 19 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన వైనం
బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందస్తున్న వైద్యులు
విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

తూర్పుగోదావరి జిల్లా తునిలో విషాహారం ఘటన కలకలం రేపింది. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వసతి గృహంలో వండిన సాంబారులో బల్లి పడటంతో 19 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన నిన్న మధ్యాహ్నం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. కళాశాల హాస్టల్‌లో నివసిస్తున్న 49 మంది విద్యార్థినులు నిన్న మధ్యాహ్నం భోజనం చేశారు. భోజనం చేసిన కాసేపటికే 19 మంది విద్యార్థినులకు కడుపునొప్పి ప్రారంభమైంది. అనుమానంతో వారు సాంబారు గిన్నెను పరిశీలించగా, అందులో చనిపోయిన బల్లి కనిపించడంతో విద్యార్థినులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీనిపై కళాశాల ప్రిన్సిపల్ వెంటనే స్పందించి వైద్యులకు సమాచారం అందించారు.సాయంత్రం సమయానికి విద్యార్థినులకు కడుపునొప్పి తీవ్రం కావడంతో వారిని హుటాహుటిన తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థినులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎవరికీ ఎలాంటి ప్రమాదం లేదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. మహేశ్వరరావు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా రాత్రంతా వారిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచి, పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే యనమల దివ్య అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. టీడీపీ నాయకులు యినుగంటి సత్యనారాయణ, మోదుకురి వెంకటేశ్, మళ్ల గణేశ్ తదితరులు ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.



తెలంగాణలో పెరగనున్న పగటి ఉష్ణోగ్రతలు



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలతో వాతావరణం చల్లబడింది. ఇప్పుడు పరిస్థితులు మళ్లీ క్రమంగా మారుతున్నాయి. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో పొడి గాలులు వీస్తున్నాయని తెలంగాణ వాతావరణ శాఖ పేర్కొంది. దీంతో నేటి నుంచి పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే అవకాశాలు ఉన్నట్లు ప్రకటించింది.. అనేక ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉదయం వేళల్లో మాత్రం చల్లటి వాతావరణం కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు.అక్టోబర్ 2 వరకు తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు లేకుండా పొడి వాతావరణం కనపడుతుందని అధికారులు వివరిస్తున్నారు. అయితే సెప్టెంబర్ 29న దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశాలు కనపడుతున్నాయి. ఈ వర్షాలు విస్తృతంగా కాకుండా అక్కడక్కడ మాత్రమే కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇతర జిల్లాల్లో పెద్దగా వర్ష సూచనలు లేవన్నారు.అక్టోబర్ 2 తర్వాత గాలుల దిశ మారవచ్చని అంచనా. ఈస్టర్లీ గాలుల ప్రభావం పెరిగితే ఆగ్నేయ తెలంగాణలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడే పరిస్థితులు మాత్రం ఉండకపోవచ్చని అధికారులు వివరించారు.

రేషన్ లో సన్న బియ్యం పథకం సంతృప్తినిచ్చింది..



గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదు
స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)


రేషన్ షాప్ లలో సన్న బియ్యం పథకం పంపిణీ ఎంతో సంతృప్తినిచ్చిందని రాష్ట్ర భారీ నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాల చెందిన అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి మంత్రి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వమని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పథకం లేదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని తమ పార్టీ అధికారంలోకి వచ్చాక 16.32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఇచ్చిన వాటితో కలిపి 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం కొత్త వాటితో కలిపి మొత్తం 3,72,658 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో గరిడేపల్లి, పాలకీడు, నేరేడుచర్ల మండలలో కొత్త రేషన్ కార్డులు మంత్రి పంపిణీ చేశారు. సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన దొడ్డుబియ్యం బ్లాక్ అమ్మకాలు పాల్పడానికి ఉపయోగపడ్డాయని తెలియజేసారు.తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి, ఒక్క మనిషికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రంలో 85% మంది జనాభా కు కడుపునిండా అన్నం పెట్టే పథకం పెట్టడం చాలా సంతృప్తినిచ్చిందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం హుజూర్నగర్ లో, కొత్త రేషన్ కార్డులను తిరుమలగిరిలో ఈ రెండు సంక్షేమ పథకాలను మన జిల్లా నుండి ప్రారంభించుకోవటం చాలా సంతోషకరమైన విషయమన్నారు. అర్హులై ఉండి ఎవరికైనా కార్డు రానివారికి దరఖాస్తు చేసుకున్నచో కొత్త రేషన్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.

పేదలకు కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం..

తీవ్ర అనారోగ్యం, ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలకు చెందిన మొత్తం 5,319 మంది బాధితులకు దాదాపు రూ.21.62 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అనారోగ్యం బారినపడి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలను ఆదుకోవడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అత్యధికంగా సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేయించి బాధితులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తున్నామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

పెట్టుబడులను ఆదాయంగా మార్చడమే కీలకం

లక్ష్యం ఐదు రెట్లు.. ప్రస్తుత వృద్ధి వేగం సగమే
ఏటా 17.5% వృద్ధి తప్పనిసరి ప్రస్తుతం
జీఎస్‌డీపీ వృద్ధి 10.7 శాతమే
ఐదు నెలల్లో రూ. 14,840 కోట్ల రెవెన్యూ లోటు.. రూ. 34వేల కోట్లకు పైగా అప్పులు
రూ.34,285 కోట్లకు చేరిన ద్రవ్యలోటు



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణను దేశంలోనే బల మైన ఆర్థిక వ్యవస్థగ తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ సంకల్పానికి ప్రస్తుత ఆర్థిక గణాంకాలు పరీక్షగా మారాయి. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకోగా.. తొలి 5 నెలల ఆర్థిక లెక్కలు షాక్ ఇస్తున్నాయి. 2026 బడ్జెట్‌లో ఏడాదికి రూ.6,857.76 కోట్ల రెవెన్యూ మిగులు వస్తుందని అంచనా వేయ గా.. అందుకు భిన్నంగా ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఏకంగా రూ. 14,840.81 కోట్ల రెవెన్యూ లోటు నమోదైంది.భారీ ఆర్థిక లక్షాల దిశగా ప్రభు త్వం పరుగులు తీస్తున్న వేళ.. ఆదాయం, వ్యయాల వాస్తవ లెక్కలు సవాల్‌గా మా రాయి. 'తెలంగాణరైజింగ్ భాగంగా రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రభు త్వం భారీ లక్ష్యాలను నిర్దేశించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడం, కొత్త పారిశ్రామిక కారిడార్లు, ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం, కొత్త పట్టణ ప్రాంతాల అభివృద్ధి, హైస్పీ డ్ రైలు వంటి మౌలిక వసతుల ప్రాజెక్టుల ద్వారా పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం ముందుకెళు ్నది. కానీ, ఈ లక్ష్యాలన్నీ సాకారం కావాలంటే పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ ఎంతో అవసరం. అప్పులపై ఆధారపడుతున్న రాష్ట్రం..రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో ద్రవ్యలోటు కూడా కీలక అంశమని నిపుణులు చెబుతున్నారు. 2026 రూ.58,458.71 కోట్ల ద్రవ్యలోటు అంచనా వేయగా, తొలి ఐదు నెలల్లోనే అది రూ.34,285.22 కోట్లకు చేరింది. అంటే పూర్తి సంవత్సరానికి అంచనా వేసిన ద్రవ్యలోటులో గణనీ యమైన భాగం ఆర్థిక సంవత్సరం మొద టిదశలోనే నమోదైంది. ఇదేసమయంలో ప్రభుత్వం తొలి ఐదు నెలల్లో రూ.34 వేల కోట్లకు పైగా అప్పులు సమీకరించింది. పూర్తి సంవత్సరానికి 58 వేల కోట్లకుపైగా రుణ సమీకరణ అంచనా ఉండగా, ఇప్పటికే పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోవాల్సి వచ్చింది.అయితే అభివృద్ధి ప్రాజెక్టులకు పెట్టుబడి పెట్టి, భవిష్యత్‌లో ఆర్థిక కార్యకలాపాలను పెంచే విధంగా రుణాలను వినియోగిస్తే దాని ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థకు పరిశ్రమలకు భూమి, విద్యుత్, నీరు, రహదారులు, లాజిస్టిక్స్, విమానాశ్రయాలు, పట్టణ రవాణా, డిజిటల్ మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో నిరంతర పెట్టుబడులు వంటి అంశాలు ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో 2026 బడ్జెట్‌లో మూలధన వ్యయానికి రూ.47,267.28 కోట్లు కేటాయించారు.కానీ తొలి ఐదు నెలల్లో ఖర్చు చేసింది రూ.12,412.53 కోట్లు మాత్రమే. ఇది మొత్తం కేటాయింపులో 26.26 శాతంగా ఉంది. భారీ ప్రాజెక్టులు కాగితంపై ఉండటం, వాటికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడం ఒక దశ మాత్రమే. భూసేకరణ, అనుమతులు, టెండర్లు, కాంట్రాక్టులు, పనుల పురోగతి, చెల్లింపులు వంటి దశలను వేగంగా పూర్తి చేసి ఆ పెట్టుబడిని భౌతిక ఆస్తులుగా మార్చినప్పుడే అది ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది.

17.5 శాతం వృద్ధి రేటు అవసరం..

తెలంగాణ రైజింగ్ రోడ్‌మ్యాప్‌లో ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణం సుమారు 200 బిలియన్ డాలర్లుగా పేర్కొంది. 2034 నాటికి దాన్ని 1 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలంటే కేవలం పది సంవత్సరాల్లో ఐదు రెట్లు పెంచాల్సి ఉంటుంది. ఇది సాధారణ వృద్ధి లక్ష్యం కాదు. 200 నుంచి 1,000 బిలియన్ డాలర్లకు వెళ్లాలంటే సుమారు 17.5 శాతం వార్షిక సమ్మిళిత వృద్ధి రేటు అవసరం. 2025 తెలంగాణ నామినల్ జీఎస్‌డీపీ వృద్ధి సుమారు 10.7 శాతంగా నమోదైందిదీన్ని 17.5 శాతం అవసరమైన వార్షిక వృద్ధితో పోల్చితే చాలా అంతరం కనిపిస్తుంది. అంటే ట్రిలియన్ డాలర్ లక్ష్యానికి గానూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వృద్ధి వేగాన్ని నిర్మాణాత్మకంగా పెంచాల్సి ఉంటుంది. అందుకు తయారీ రంగం విస్తరణ, సేవల రంగంలో కొత్త అవకాశాలు, ఎగుమతుల పెంపు, టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఏఐ, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్ వంటి రంగాలను మరింత వేగంగా విస్తరించాల్సి ఉంటుంది.తెలంగాణకు ఇప్పటికే హైదరాబాద్ రూపంలో బలమైన సేవల రంగం ఉంది. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, రియల్ ఎస్టేట్, ఆర్థిక సేవలు వంటి రంగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఆధారాలుగా ఉన్నాయి. అయితే ట్రిలియన్ డాలర్ లక్ష్యానికి మరింత విస్తృతమైన ఆర్థిక పునాది అవసరం. అందుకే కేవలం 'ఎన్ని పెట్టుబడులు వచ్చాయి?' అనే అంశం మాత్రమే కాకుండా ఎన్ని పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించాయి?, ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి?, ఎగుమతులు ఎంత పెరిగాయి?, రాష్ట్ర ఆదాయానికి ఎంత తోడ్పడింది?, స్థానిక ఆర్థిక వ్యవస్థపై ఎంత ప్రభావం చూపింది? వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

హామీల అమలుకు భారీగా ఖర్చు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తుండగా, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య పింఛన్‌ను రూ.4,000కు పెంచడం, అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం వంటి హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాల్సి ఉంది. వీటి అమలుకు అవసరమైన వార్షిక వ్యయం ఎంత? దానికి శాశ్వత ఆదాయ వనరులు ఏమిటి? ఇప్పటికే ఉన్న సంక్షేమ వ్యయాలతో కలిపి మొత్తం భారం ఎంత అవుతుంది? అనే అంశాలు కీలకం కానున్నాయి. తెలంగాణ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోంది.ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, జీసీసీలు, రియల్ ఎస్టేట్, స్టార్టప్ల వంటి రంగాల కారణంగా నగరం రాష్ట్రానికి ప్రధాన ఆర్థిక ఇంజిన్‌గా ఉంది.అయితే ట్రిలియన్ డాలర్ లక్ష్యానికి హైదరాబాద్ వృద్ధితో రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో పరిశ్రమలు, సేవల రంగం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, టెక్స్టైల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలు అభివృద్ధి చెందడం కూడా అవసరమని నిపుణులు చెబుతున్నారు. రైజింగ్ ప్రాజెక్టులపై భారీ అంచనాలు..ట్రిలియన్ డాలర్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ప్రాజెక్టుల్లో భారత్ ఫ్యూచర్ సిటీ కీలకమైనది. అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు, టెక్నాలజీ సంస్థలు, కొత్త పట్టణ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా దీన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. అదే విధంగా మూసీ పునరుజ్జీవన కార్యక్రమం హైదరాబాద్ పట్టణ ఆర్థిక వ్యవస్థను మార్చే ప్రాజెక్టుగా ప్రభుత్వం పేర్కొంటోంది. క్యూర్, ప్యూర్, రేర్ వంటి ప్రాంతీయ అభివృద్ధి వ్యూహాల ద్వారా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. హైదరాబాద్ హైదరాబాద్టచెన్నై మధ్య హైస్పీడ్ రైలు ప్రతిపాదనలు కూడా రాష్ట్రాన్ని ఇతర ప్రధాన ఆర్థిక కేంద్రాలతో మరింత వేగంగా అనుసంధానించాలన్న వ్యూహంలో భాగంగా ఉన్నాయి. కానీ ఈ ప్రాజెక్టులలో చాలా వరకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో మాత్రమే కాకుండా కేంద్ర అనుమతులు, నిధులు, రైల్వేలు, జాతీయ రహదారులు, పర్యావరణ అనుమతులు, భూసేకరణ వంటి అనేక అంశాలు ముడిపడి ఉంటాయి.ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి అవసరమైన ప్రాజెక్టులు, నిధులు, అనుమతులపై విజ్ఞప్తులు చేస్తున్నారు. అయితే సీఎం విజ్ఞప్తుల చేసినప్పటికీ ఎన్ని ప్రతిపాదనలకు సూత్రప్రాయ ఆమోదం లభించింది?, ఎన్ని ప్రాజెక్టులకు నిధులు మంజూరయ్యాయి?, ఎన్ని ప్రాజెక్టులు భూసేకరణ దశ దాటాయి?, ఎన్ని పనులు గ్రౌండ్‌లో ప్రారంభమయ్యాయి?, ఎన్ని ప్రాజెక్టులు ఉత్పత్తి, ఉద్యోగాలు సృష్టించే దశకు చేరాయి? వంటి ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సిన అవసరం ఉంది.

రాష్ట్ర ప్రజలు ఓట్లేసి సీఎంను చేస్తే.. సోనియా కుటుంబం కోసం ప్రాణాలిస్తారా?

రాహుల్‌గాంధీని చూస్తే జాలేస్తోంది: కిషన్‌రెడ్డి



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్ర ప్రజలు ఓట్లేసి రేవంత్‌ను సీఎం చేస్తే, ఆయన మాత్రం సోనియా కుటుంబం కోసం ప్రాణాలర్పిస్తారా?.. అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రప్రజల కంటే సోనియా కుటుంబమే ఆయనకు ప్రాధాన్యంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ సహా హిమాచల్, కర్ణాటక రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసి, అవినీతిలో కూరుకుపోయాయని ఆరోపించారు. ధైర్యముంటే, ఆయా రాష్ట్రాల్లో మళ్లీ పోటీ చేసి గెలవాలని రాహుల్‌గాంధీకి సవాల్ విసిరారు.ఆదివారం, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ వైఖరిని చూస్తుంటే జాలేస్తోందని ఎద్దేవా చేశారు. తాము ఓట్లను చోరీ చేయమని, ప్రజల మనసులను గెలుచుకుంటామని.. అందుకే జనం పదేపదే బీజేపీని ఆశీర్వదిస్తున్నారని చెప్పారు. ఓడిపోతే ప్రజాతీర్పును అవమానిస్తూ.. గెలిస్తే మాత్రం సమర్థతగా ప్రచారం చేసుకోవడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. యూపీ, బెంగాల్, బిహార్, ఏపీ వంటి రాష్ట్రాల్లో ఆ పార్టీ ఎందుకు అధికారంలోకి రాలేకపోతుందో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు.ఎన్నికల కమిషన్ సభ్యుల మధ్య విభేదాలపై స్పందిస్తూ.. ప్రజాస్వామ్యంలో అంతర్గతంగా చర్చలు సహజమని అన్నారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని కమిషన్ సభ్యులు స్పష్టత ఇచ్చాక విపక్షాలు రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్‌తో పాటు నల్లగొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేయడమే కాకుండా.. విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

మన్మోహన్ పేరుతో యూనివర్సిటీ పెట్టాం

ఈ సారి వచ్చినప్పుడు కొత్తగూడెంలోని మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్స్ వర్సిటీని చూడండి
ఎక్స్‌లో రాజ్‌దీప్ సర్దేశాయి ట్వీట్‌కు సీఎం రేవంత్ రీ ట్వీట్

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణపై ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయి, సీఎం రేవంత్‌రెడ్డి మధ్యన ఎక్స్‌లో ట్వీట్-రీట్వీట్‌లు సాగాయి. శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మన్మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఆ విషయాన్ని రాజ్‌దీప్ సర్దేశాయి ఎక్స్‌లో పేర్కొంటూ.. మన్మోహన్ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తించడం సంతోషమేనని, అయినప్పటికీ ఆయన పేరుతో యూనివర్సిటీ లేదా కళాశాల ప్రారంభిస్తే బాగుండేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ ఎక్స్ ఖాతాకు ట్యాగ్ చేశారు.

10వేల అడుగులు నిజం.. ఈ లెక్క ఎక్కడిది?
చాలామందికి తెలియని ఆసక్తికర విషయం

మనం వ్యాయమం చేయాడినికి జీమ్ కు వెళ్లినా.. లేదా ఏదైనా హస్పిటల్ వెళ్లినా.. ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు 10 వేల అడుగులు వేయాలని అని పోస్టర్లు తరచూ కనిపిస్తూ ఉంటాయి. దాదాపుగా చాలామంది వైద్యులు చెప్పే మాటా కూడా ఇదే. చేతి గడియారాలు, మొబైల్ యాప్‌లు కూడా చాలా వరకు అదే లక్ష్యాన్ని గుర్తు చేస్తుంటాయి. అందుకే చాలామంది రోజూ ఎన్ని అడుగులు నడిచామో చూసుకుంటూ ఉంటారు. కానీ అసలు ఈ 10 వేల అడుగులు అనే లెక్క ఎక్కడి నుంచి వచ్చింది? అనేది ఆసక్తికరమైన విషయం.



జపాన్‌లో మొదలై..

రోజుకు 10 వేల అడుగులు వేయాలి అనే మాట మొట్టమొదటి సారి జపాన్‌లో ప్రాచుర్యంలోకి వచ్చింది. 1960 సమయంలో జపాన్‌లో అడుగులు లెక్కించే ఒక చిన్న పరికరం మార్కెట్‌లోకి అందుబాటులోకి వచ్చింది. దానికి 'మాన్పో-కే' అనే పేరు పెట్టారు. జపనీస్ భాషలో "మాన్" అంటే 10 వేలు, "పో" అంటే అడుగులు, "కే" అంటే కొలిచే పరికరం. అంటే దాని అర్థం 10 వేల అడుగులు లెక్కించే పరికరం అన్నమాట.ఆ సమయంలో ప్రజలను ఎక్కువగా నడవడానికి ప్రోత్సహించేందుకు ఈ పేరు పెట్టారు. పేరు సులభంగా గుర్తుండేలా ఉండటంతో, "రోజుకు 10 వేల అడుగులు" అనే మాట జనాల్లో బాగా పాపులర్ అయింది.

ఇది మొదట వైద్యుల లెక్క కాదు

చాలామంది అనుకునేలా 10 వేల అడుగులు అనేది మొదట వైద్య పరిశోధన నుంచి వచ్చిన సంఖ్య కాదు. ఇది మొదటగా ఒక అడుగులు లెక్కించే పరికరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపయోగించిన ఆకర్షణీయమైన లక్ష్యం. తర్వాత కాలంలో ఆరోగ్య ప్రచారాలు, చేతి గడియారాలు, మొబైల్ యాప్‌లు ఈ సంఖ్యను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాయి.అంటే 10 వేల అడుగులు అనే సంఖ్య మొదట అమ్మకాలకు అనుకూలమైన మాటగా పుట్టింది. కానీ ఆ తర్వాత అది మంచి ఆరోగ్య అలవాటుగా మారింది. ఎందుకంటే రోజంతా కూర్చునే జీవనశైలితో పోలిస్తే, 10 వేల అడుగులు నడవడం శరీర కదలికను చాలా పెంచుతుంది.

అయితే 10 వేల అడుగులు మంచివేనా?

అవును... రోజూ నడక ఆరోగ్యానికి చాలా మంచిది. 10 వేల అడుగులు వేయడం వల్ల శరీరం చురుకుగా ఉంటుంది. గుండె ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది. రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. నిద్ర కూడా బాగా పడుతుంది.కానీ 10 వేల అడుగులే అందరికీ తప్పనిసరి అని అనుకోవాల్సిన అవసరం లేదు. నడక అలవాటు లేని వ్యక్తి ఒక్కసారిగా 10 వేల అడుగులు వేయడం కష్టం. కొందరికి మోకాళ్ల నొప్పి, కాళ్ల నొప్పి రావచ్చు. అందుకే శరీర సామర్థ్యాన్ని బట్టి లక్ష్యం పెట్టుకోవాలి.

అందరికీ ఒకే లెక్క సరిపోదు...

ఒక యువకుడికి 10 వేల అడుగులు సాధారణ లక్ష్యం కావచ్చు. కానీ వయసు ఎక్కువగా ఉన్నవారికి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి, కార్యాలయంలో ఎక్కువసేపు కూర్చునే వారికి మొదట 4 వేల నుంచి 6 వేల అడుగులు కూడా మంచి ప్రారంభం కావచ్చు.ఇప్పటివరకు వ్యాయామం అలవాటు లేని వారు మొదట తక్కువ అడుగులతో మొదలుపెట్టి, క్రమంగా పెంచుకోవడం మంచిది. రోజుకు 3 వేల అడుగులు వేసేవారు ఒక్కసారిగా 10 వేల అడుగులు కాకుండా, ముందుగా 5 వేల, తర్వాత 7 వేల, ఆ తర్వాత 10 వేలలా పెంచుకుంటే శరీరం అలవాటు పడుతుంది.

బరువు తగ్గడానికి 10 వేల అడుగులు సరిపోతాయా?

నడక బరువు తగ్గడంలో సహాయపడుతుంది. కానీ ఆహారం అదుపులో లేకపోతే 10 వేల అడుగులు వేసినా ఫలితం తక్కువే. ఉదయం నడిచి వచ్చి ఎక్కువ కేలరీలు ఉన్న ఆహారం తింటే బరువు తగ్గడం కష్టం.అందుకే బరువు తగ్గాలంటే నడకతో పాటు ఆహార నియంత్రణ కూడా అవసరం. వేయించిన పదార్థాలు, తీపి పదార్థాలు, ఎక్కువ నూనె ఉన్న ఆహారం తగ్గించడం మంచిది. తగినంత నీళ్లు తాగడం, రాత్రి తేలికగా భోజనం చేయడం, సరైన నిద్ర కూడా ముఖ్యం.

లెక్క చూసి టెన్షన్ పడొద్దు...

చాలామంది చేతి గడియారంలో 10 వేల అడుగులు పూర్తికాలేదంటే ఆందోళన చెందుతుంటారు. కానీ ఆరోగ్యానికి కదలిక ముఖ్యం, సంఖ్య మాత్రమే కాదు. కొందరు రోజూ 7 వేల అడుగులు వేసినా, ఆహారం బాగుంటే, నిద్ర సరిగా ఉంటే, ఒత్తిడి తక్కువైతే ఆరోగ్యం మెరుగ్గా ఉండొచ్చు. అలాగే కొందరు 10 వేల అడుగులు వేసినా, రోజంతా సరైన ఆహారం తీసుకోకపోతే, నిద్ర సరిగా లేకపోతే ఆశించిన ఫలితం కనిపించకపోవచ్చు.

చివరిగా.. అసలు నిజం ఇదే

రోజుకు 10 వేల అడుగులు అనే లక్ష్యం మొదట శాస్త్ర పరిశోధనలో పుట్టిన సంఖ్య కాదు. జపాన్‌లో అడుగులు లెక్కించే పరికరానికి పెట్టిన పేరుతో ఈ మాట ప్రాచుర్యంలోకి వచ్చింది. అయితే ఆ మాట వల్ల ప్రజలు ఎక్కువగా నడవడం మొదలుపెట్టారు. అందుకే అది మంచి ఆరోగ్య అలవాటుగా మారింది.కాబట్టి 10 వేల అడుగులు మంచిదే. కానీ అదే అందరికీ తప్పనిసరి లెక్క కాదు. మీ శరీరానికి సరిపోయేంత నడవండి. క్రమంగా అడుగులు పెంచుకోండి. ప్రతిరోజూ కదలడం అలవాటు చేసుకోండి. అదే అసలైన ఆరోగ్య రహస్యం.

పద్మాసనంలో ఎక్కువసేపు కూర్చోవడం మంచిదేనా?



కూర్చోవడం, పని చేయడం దైనందిన జీవితంలో ఒక అంతర్భాగంగా మారింది. సౌకర్యం కోసం, ప్రజలు తరచుగా పద్మాసనంలో(కాళ్లు ముడుచుకుని) కూర్చోవడానికి ఇష్టపడతారు. అయితే, పద్మాసనంలో కూర్చునే భంగిమ శరీరంపై హానికరమైన ప్రభావాన్ని చూపుతుందని కొందరు అంటారు. ఇది ఎంత వరకు నిజమో ఇప్పుడు తెలుసుకుందాం..ఆరోగ్య నిపుణుల ప్రకారం, ఒకే భంగిమలో ఎక్కువసేపు కూర్చోవడం మంచిది కాదు. ఎక్కువసేపు పద్మాసనంలో కూర్చుంటే కాళ్లలో తిమ్మిరి, జలదరింపు రావచ్చు. నరాలపై ఒత్తిడి పడుతుంది. కొంచెం నొప్పి లేదా బిగుతుగా అనిపించవచ్చు. మన వెన్నెముక బలంగా ఉండి, భిన్నమైన భంగిమలకు సరిపోతుంది. కానీ, ఎక్కువసేపు కదలకుండా ఉంటే మాత్రం వెన్ను నొప్పి, మోకాలి నొప్పి రావచ్చు. కొద్దిసేపు పద్మాసనంలో కూర్చోవడం వల్ల ఏ మాత్రం హాని ఉండదు. కానీ ఇప్పటికే మోకాళ్ల నొప్పి లేదా సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.పద్మాసనం కొద్దిసేపు వేయడం వల్ల కూడా ఏకాగ్రత పెరగడమే కాకుండా, శారీరక, మానసిక ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు చేకూరతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తొడలు, మోకాళ్లకు బలాన్ని ఇస్తుంది, ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను కలిగిస్తుంది. కానీ ఒకే భంగిమలో ఎక్కువసేపు కూర్చోవడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. మధ్య మధ్యలో లేచి కదలాలని.. శరీరాన్ని యాక్టివ్‌గా ఉంచాలని చెబుతున్నారు.

బరువు తగ్గేందుకు కొత్తగా ట్రెండ్ అవుతున్న 9-1 హెల్త్ రూల్.. ఏంటిది.. ఏం చేయాలి..?

బరువు తగ్గేందుకు కొత్త కొత్త డైట్‌లు, ఫిట్‌నెస్ చాలెంజ్‌లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం పొందుతున్న ఈ రోజుల్లో, సులభంగా పాటించగలిగే ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. అలాంటి విధానాల్లో ప్రస్తుతం ప్రాచుర్యం పొందుతున్నది 9-1 హెల్త్ రూల్. కఠినమైన ఆహార నియమాలు లేదా ఆకలి మానేసే డైట్‌లకు బదులుగా, ప్రతిరోజూ ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరుచుకోవడంపై ఈ పద్ధతి దృష్టి పెడుతుంది. 9-1 హెల్త్ రూల్‌లో రోజంతా పాటించాల్సిన తొమ్మిది ఆరోగ్యకరమైన అలవాట్లు ఉంటాయి. ఇవి పోషకాహారం, శారీరక చలనం, నీటి వినియోగం, నిద్ర, మానసిక ఆరోగ్యం వంటి అంశాలను సమతుల్యంగా మెరుగుపరచడంలో సహాయపడతాయి. కేవలం కేలరీలు లెక్కించడం కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని స్థిరంగా కొనసాగించడం దీని ప్రధాన ఉద్దేశ్యం.

9 గంటల పాటు శరీరం చురుగ్గా ఉండాలి..

ఈ నియమం ప్రకారం రోజుకు 9 గంటల పాటు శరీరం చురుకుగా ఉండేలా చూసుకోవాలి. దీని అర్థం 9 గంటలపాటు వ్యాయామం చేయడం కాదు. ఎక్కువసేపు ఒకేచోట కూర్చోకుండా నడవడం, నిలబడటం, ఇంటి పనులు చేయడం, మధ్య మధ్యలో స్ట్రెచింగ్ చేయడం వంటి చిన్న చిన్న కదలికలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలి. రోజుకు కనీసం ఎనిమిది గ్లాసుల నీరు తాగాలి. తగినంత నీరు శరీర జీవక్రియలను మెరుగుపరచడంతోపాటు జీర్ణక్రియ, శక్తి స్థాయిలు, ఆకలి నియంత్రణకు కూడా సహాయపడుతుంది. రోజువారీ ఆహారంలో కనీసం ఏడు సర్వింగ్స్ పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. ఇవి ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను అందించడంతోపాటు ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి.



వర్షాకాలం.. 10 ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి.. లేదంటే ముప్పే!



ఎండాకాలం ముగిసి వర్షాకాలం ప్రారంభమైంది. వర్షాలతో వాతావరణం చల్లబడుతుంది. అయితే అదే సమయంలో జలుబు, జ్వరం, గొంతు నొప్పి వంటి సీజనల్ అనారోగ్య సమస్యలు కూడా పెరుగుతాయి. ఇవి సాధారణ సమస్యలే కదా అని నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్యపరమైన ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వర్షాల కారణంగా నీరు నిల్వ ఉండటం, వాతావరణ మార్పులు చోటుచేసుకోవడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

బయట ఆహారానికి నో చెప్పండి..

వర్షాకాలంలో బయట లభించే బజ్జీలు, టీ వంటి ఆహార పదార్థాలు ఆకర్షణీయంగా అనిపిస్తాయి. అయితే వీటిని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా బయట కట్ చేసి విక్రయించే పండ్లు లేదా మూతలేకుండా ఉంచిన ఆహారం తీసుకోవడం ప్రమాదకరం. వీలైనంత వరకు గోరువెచ్చని నీరు తాగడం, వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం మంచిది.

దోమలతో జర జాగ్రత్త..

వర్షాకాలం దోమల పెరుగుదలకు అనుకూలమైన సమయం. ఎక్కడ చూసినా నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వేగంగా వ్యాప్తి చెందుతాయి. ఇంటి పరిసరాల్లోని గుంటలు, బకెట్లు, ట్యాంకులు వంటి చోట్ల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుంది. అందుకే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అత్యంత అవసరం.

ఈ ఫుడ్స్ బెస్ట్..

వర్షాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవడం అవసరం. వేడి సూప్‌లు, పప్పులు, ఆకుకూరలు, తాజా పండ్లు, తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది. అధిక నూనె, ఎక్కువ మసాలా, చల్లని పదార్థాలను తగ్గిస్తే శరీరం సీజనల్ ఇన్‌ఫెక్షన్లను సమర్థంగా ఎదుర్కోగలదు.

నిర్లక్ష్యం వద్దు..

జ్వరం, దగ్గు, గొంతునొప్పి, విరేచనాలు వంటి సమస్యలు రెండు రోజులకంటే ఎక్కువ కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు. ఇంట్లోనే మందులు వాడుతూ ఆలస్యం చేయడం కంటే వెంటనే వైద్యుడిని సంప్రదించడం సురక్షితం. ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, వృద్ధుల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవాలి.మొత్తానికి వర్షాకాలాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. పరిశుభ్రమైన నీరు తాగడం, వేడి ఆహారం తీసుకోవడం, దోమల నియంత్రణ చేపట్టడం, తడి బట్టలను ఎక్కువసేపు ధరించకుండా ఉండటం వంటి అలవాట్లు పాటిస్తే ఈ సీజన్‌ను ఆరోగ్యంగా ఆస్వాదించవచ్చు.

జీలకర్ర, సెలెరీ, మెంతి నీరు.. ఉదయం ఖాళీ కడుపుతో తాగడానికి ఏది ఎక్కువ మంచిది?

ఈ రోజుల్లో జీలకర్ర నీరు, సెలెరీ నీరు, మెంతి నీరు వంటి ఇంటి చిట్కాలతో ఉదయం ప్రారంభించడం ఒక ట్రెండ్‌గా మారింది. ఇవి బరువు తగ్గించడంలో, శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయని సోషల్ మీడియాలో చెబుతున్నారు. అయితే ఆయుర్వేద నిపుణుల ప్రకారం ఇవి అందరికీ ఒకేలా పనిచేయవు. ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని బట్టి వాటి ప్రభావం మారుతుంది. అందుకే ఎవరికి ఏ పానీయం మంచిదో తెలుసుకోవడం అవసరం.

జీలకర్ర నీరు



జీలకర్ర నీరు జీర్ణక్రియకు చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇది కడుపులో జీర్ణ ఎంజైమ్‌లు, పైత్యరసం విడుదలను పెంచి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. భోజనం తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా బరువుగా అనిపించే సమస్యలు ఉన్నవారికి ఇది ఉపయోగకరం. ఉదయం ఖాళీ కడుపుతో తాగితే మంచి ఫలితం ఉంటుంది. తయారు చేయడానికి ఒక టీస్పూన్ జీలకర్రను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం వడకట్టి తాగాలి.



సెలెరీ నీరు

సెలెరీలో థైమోల్ అనే పదార్థం ఉంటుంది. ఇది కడుపు నొప్పి, తిమ్మిర్లు, అజీర్ణం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అయితే ఇది చాలా ఘాటుగా ఉండే కారణంగా జాగ్రత్త అవసరం. యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట లేదా దీర్ఘకాలిక గ్యాస్ట్రిటిస్ ఉన్నవారు దీన్ని రోజూ తీసుకోకూడదు. ఎందుకంటే ఇది ఆమ్లత్వాన్ని పెంచవచ్చు. గర్భిణీలు సెలెరీ నీరు పూర్తిగా మానుకోవడం మంచిది, ఎందుకంటే ఇది గర్భాశయ సంకోచాలను ప్రేరేపించవచ్చు. దీనిని అప్పుడప్పుడు మాత్రమే ఔషధంగా ఉపయోగించాలి.

మెంతి నీరు

మెంతి నీరు జీవక్రియను మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మెంతుల్లో ఉండే కరిగే పీచు పదార్థం ఆహారం జీర్ణం అవడాన్ని నెమ్మదింపజేస్తుంది. ఇది ప్రీడయాబెటిస్, టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరం. అలాగే దీర్ఘకాలిక మలబద్ధకం ఉన్నవారికి కూడా సహాయపడుతుంది. అయితే మెంతుల నీరు కొంచెం చేదుగా ఉంటుంది. ఎక్కువగా తీసుకుంటే విరేచనాలు కావచ్చు. డయాబెటిస్ మందులు తీసుకునే వారు వైద్యులను సంప్రదించిన తర్వాత మాత్రమే మెంతుల నీరు తాగడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.మీ ప్రధాన లక్ష్యం బరువు తగ్గడం అయితే జీలకర్ర నీటిని ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

తెలుగులోకి కీర్తి సురేశ్ కాంట్రవర్సీ మూవీ!

తెలుగులోకి కీర్తి సురేశ్ కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో కీర్తి సురేశ్ ()ప్రధాన పాత్రలో నటించిన తాజాచిత్రం 'డోరతీ'. ఈ సినిమా ఇప్పటికే పలు భాషల్లో విడుదలై, ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ దక్కించుకుంది. ఇప్పుడీ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని తాజాగా చిత్రబృందం అధికారంగా ప్రకటించింది. తెలుగు రిలీజ్ అప్డేట్‌ను పంచుకుంటూ 'అపారమైన ప్రేమ, సానుకూల స్పందన తర్వాత, డోరతీ మూవీ టాలీవుడ్‌కు వస్తోంది.తెలంగాణ, ఏపీ లో స్పిరిట్ మీడియా ఇన్ ద్వారా అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది' అంటూ ఈ మూవీకి సంబంధించిన పోస్టర్‌ను పంచుకున్నారు. ఇదిలావుంటే, సెప్టెంబర్ 25న విడుదల సందర్భంగా సోషల్ మీడియాలో తీవ్ర వివాదానికి తెరతీసిందీ చిత్రం. ఈ సినిమాలో ఉన్న బోల్డ్ కంటెంట్, ఇద్దరు పురుష పాత్రల మధ్య చూపించిన ఇంటీమేట్ సీన్లు, ముద్దు సన్నివేశాలు నెట్టింట పెనుతుఫానుకు కారణమయ్యాయి. తమిళ సంస్కృతిని తక్కువ చేసి చూపిస్తున్నారంటూ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్‌ను, హీరోయిన్ కీర్తి సురేశ్‌ను ఒక వర్గం నెటిజన్లు మండిపడ్డారు. అంతేకాదు ఈ సినిమాను మలేషియాలో థియేటర్లలో విడుదల చేయడానికి అనుమతి లభించలేదు. మరి ఇలాంటి వివాదాల మధ్య టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న ఈ చిత్రాన్ని ఇక్కడ ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో చూడాలికాంట్రవర్సీ మూవీ!





సోనూసూద్‌పై వైరల్ కామెంట్స్!

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా(మరోసారి తన సరికొత్త లుక్‌తో సోషల్ మీడియాను) షేక్ చేస్తోంది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా బాలీవుడ్ చిత్రం 'వాన్' ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. అయితే, ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ముంబైలో జరిగిన నెట్‌ఫ్లిక్స్ పాపులర్ రియాలిటీ టాక్ షో 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో' షూటింగ్‌లో తమన్నా పాల్గొంది. ఈ ఈవెంట్ సెట్స్ వెలుపల పాపరాజీల కెమెరాలకు తమన్నా ఇచ్చిన హాట్ అండ్ గ్లామరస్ పోజులు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి.తాజా ఎపిసోడ్‌లో సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు, వ్యక్తిగత విశేషాలను కూడా తమన్నా పంచుకుంది.

నాకు అత్తగారంటేనే ఇష్టం



మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన రియాలిటీ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కేబీసీ) సీజన్ 18లో ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. హాట్ సీట్‌లో కూర్చున్న అహేలి అనే కంటెస్టెంట్, అమితాబ్‌ను సరదాగా కొన్ని వ్యక్తిగత ప్రశ్నలు అడిగారు. అమితాబ్ భార్య జయా బచ్చన్ బెంగాల్‌కు చెందిన వారని గుర్తుచేస్తూ, "మీరు బెంగాల్ అల్లుడు.. అందుకే మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగాలనుకుంటున్నాను" అంటూ ఆమె సంభాషణను ప్రారంభించారు.ఈ క్రమంలో ఆమె, "మీ అత్తగారు, మామగారిలో మీకు ఎవరంటే ఎక్కువ ఇష్టం?"

హీరో భార్యకు నచ్చలేదని నన్ను తీసేశారు: తాప్సీ




ప్రముఖ నటి తాప్సీ తన కెరీర్ ఆరంభంలో బాలీవుడ్‌లో ఎదుర్కొన్న కొన్ని అవమానకరమైన అనుభవాలను పంచుకున్నారు. హీరో భార్యకు తాను నచ్చలేదనే వింత కారణంతో తనను ఓ సినిమా నుంచి తనను తొలగించారని వెల్లడించారు. ఇటీవల నయన్‌దీప్ రక్షిత్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాప్సీ ఈ షాకింగ్ విషయాలను పంచుకున్నారు.తాప్సీ మాట్లాడుతూ, "ఓ సినిమాకు సంతకం చేసిన తర్వాత నన్ను తొలగించారు. కారణం ఏంటని అడిగితే, 'హీరో భార్యకు మీరు నచ్చలేదు' అని చెప్పారు. ఆ హీరో భార్యకు నేనెందుకు నచ్చలేదో ఇప్పటికీ నాకు తెలియదు" అని గుర్తుచేసుకున్నారు.

మైలురాళ్ల కోసం ఆడను: విరాట్ కోహ్లీ

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో మరో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. వెస్టిండీస్‌తో తిరువనంతపురంలో ఆదివారం జరిగిన తొలి వన్డేలో అద్భుత శతకం (139 నాటౌట్) సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలోనే వన్డేల్లో 15,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారత ఆటగాడిగా, ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.మ్యాచ్ అనంతరం తన రికార్డుపై స్పందించిన కోహ్లీ, మైలురాళ్ల కంటే జట్టు విజయాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశాడు. "నా దృష్టి ఇలాంటి మైలురాళ్లపై ఉండదు. జట్టు అవసరాలకు తగ్గట్టు ఆడటంపైనే దృష్టి పెడతాను. ఈ క్రమంలో రికార్డులు వాటంతట అవే వస్తాయి. ఇన్నేళ్లుగా దేశం తరఫున ఆడే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని తెలిపాడు.ప్రస్తుతం తన కెరీర్‌లో ఈ దశలో ఆటలో సరికొత్త వెర్షన్‌ను ఆవిష్కరించుకోవాలని సవాలుగా తీసుకున్నానని కోహ్లీ చెప్పాడు. "శారీరకంగా ఫిట్‌గా ఉండటం వల్ల మానసికంగా స్వేచ్ఛగా ఆడగలుగుతున్నాను. నా నిలకడకు ఇదే కారణం. ఒక ఫార్మాట్‌కే పరిమితం కావడం వల్ల 2027 ప్రపంచకప్‌పై నా లక్ష్యాలకు మరింత స్పష్టత వచ్చింది" అని వివరించాడు. యువ ఆటగాళ్లు బయటి విషయాలను పట్టించుకోకుండా, ప్రతి మ్యాచ్‌ను చివరి మ్యాచ్‌లా భావించి ఆడాలని సూచించాడు.

ఆసియా క్రీడల్లో ముగిసిన సింధు పోరాటం..



ఆసియా క్రీడల బ్యాడ్మింటన్‌లో భారత పతక ఆశలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ షట్లర్ పీవీ సింధు క్వార్టర్ ఫైనల్‌లో పోరాడి ఓటమి పాలవ్వడంతో వ్యక్తిగత విభాగాల్లో భారత్ ప్రస్థానం ముగిసింది. చైనా క్రీడాకారిణి చెన్ యుఫీతో జరిగిన హోరాహోరీ పోరులో సింధు 21-11, 18-21, 10-21 తేడాతో పరాజయం చవిచూసింది. తొలి గేమ్ గెలిచి ఆశలు రేకెత్తించినా, ఆ తర్వాత ఆధిక్యాన్ని నిలబెట్టుకోలేకపోయింది. ముఖ్యంగా చివరి గేమ్ లో ప్రత్యర్థి జోరు ముందు సింధు నిలవలేకపోయింది.

వన్డేల్లో కోహ్లీ సరికొత్త చరిత్ర.. సచిన్ రికార్డు బద్దలు!



టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్, పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 15,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. తిరువనంతపురం వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఈ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టడం విశేషం.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.